'భవిత'ను వెంటాడుతున్న సమస్యలు

- వైకల్యమున్న చిన్నారులకు అందని సేవలు
- ఆయా కేంద్రాల్లో ఉపాధ్యాయుల కొరత
- అరకొర వసతులతోనే నిర్వహణ
- ప్రచార లోపంతో నీరుగారుతున్న ఆశయం

20 లో



జహీరాబాద్‌లోని భవిత కేంద్రం

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



సంగారెడ్డి
20
బుధవారం 2 ఆగస్టు 2017


రికార్డులను పరిశీలిస్తున్న జేసీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి

'సాఫ్ట్‌వేర్'కు సహకరించాలి

- జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు
- సర్వే నంబర్ 203లో 94 మంది రైతుల అంగీకారం

4 లో

చేనేత దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలి

- బతుకమ్మ పండుగకు మహిళలకు చీరల పంపిణీ
- చేనేత శాఖ ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్

20 లో

గతంలో ఉమ్మడి మెదక్ జిల్లా కలెక్టరేట్‌గా కొనసాగిన ప్రస్తుత సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్



బదిలీ బాధలు



కుటుంబం ఒక చోట.. విధులు మరోచోట

- రెండ్రోజులకోసారి తప్పని ప్రయాణాలు.. తిండికీ ఇబ్బందే
- అనారోగ్యానికి గురవుతున్నామంటూ ఉద్యోగుల ఆవేదన
- కొత్త జిల్లాల ఏర్పాటులో నిర్బంధ బదిలీలు
- మూడు నెలల్లోగా తిరిగి పంపుతామని హామీ
- పది నెలలయినా పట్టించుకోని వైనం
- సర్కారు, ఉద్యోగ సంఘాల నేతల తీరుపై అసంతృప్తి

జిల్లాల పునర్విభజన సందర్భంగా ఆర్డర్ టు సర్వ్ పేరుతో కొత్త జిల్లాలకు ఉద్యోగులను ఆయా శాఖలు నిర్బంధంగా బదిలీ చేశాయి. తప్పనిసరిగా వెళ్లాలని, లేదంటే చర్యలు తప్పవంటూ హెచ్చరించాయి. మూడు నెలల్లోగా తిరిగి బదిలీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. గత్యంతరం లేక తమకు కేటాయించిన ప్రాంతాలకు ఉద్యోగులు వెళ్లిపోయారు. మూడు నెలల్లో తిరిగి వస్తామనే ధీమాతో కుటుంబాలను వదిలి కొత్త ప్రాంతాలకు వెళ్లిపోయారు. తీరా పది నెలలయినా బదిలీల ఊసేలేదు. విధులు నిర్వహించేది ఒక చోట.. కుటుంబం మరోచోట ఉండడంతో రెండు మూడు రోజులకోమారు ప్రయాణాలు చేయాల్సి వస్తోందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిండికీ ఇబ్బందులు తప్పడం లేదని, ఈ క్రమంలో అనారోగ్యానికి గురవుతున్నామంటూ వాపోతున్నారు. తమ సమస్యను పట్టించుకోని ఉద్యోగ సంఘాల తీరుపై మండిపడుతున్నారు.

5 లో


నిండుకుండను తలపిస్తున్న నల్లవాగు ప్రాజెక్టు

ప్రాజెక్టు కళకళ.. భూములు వెలవెల

- నిండుకుండను తలపిస్తున్న నల్లవాగు
- చివరి ఆయకట్టు నాలుగు గ్రామాలకు అందని నీరు
- ముందు గ్రామాల రైతులు ఆడిందే ఆట
- కుడి, ఎడమ కాల్వలకు గండ్లు
- పైపులు వేసి మరీ అదనపు నీటి వినియోగం
- నష్టపోతున్న చివరి భూముల రైతులు
- ఈసారైనా తమకు నీరందేలా చేయాలని విన్నపాలు

5 లో

గులాబీ దళంలో నైరాశ్యం

- నియోజకవర్గాల పెంపు లేనట్టేనా?
- ఆశావహుల్లో ఆందోళన

4 లో

టీఆర్ఎస్ నేతల్లో నైరాశ్యం నెలకొన్నది. నియోజకవర్గాల పెంపుతో తమకు అవకాశం వస్తుందని పలువురు ఆశించారు. తమ కలలు నెరవేరుతాయని భావించారు. పెంపు లేనట్టేనని తేలడంతో ఉసూరుమంటున్నారు.



హైదరాబాద్‌కు లిఖిత్‌రెడ్డి

- యశోద, నిమ్స్ ఆస్పత్రుల్లో వైద్యపరీక్షలు
- రెండు, మూడురోజులపాటు మరిన్ని టెస్టులు
- త్వరలో నిమ్స్‌లోనే గుండెమార్పిడి శస్త్రచికిత్స



నిమ్స్‌లో లిఖిత్‌రెడ్డి

చేర్యాల : గుండె, శ్వాసకోస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఏడేళ్ల బాలుడు బోకూరి లిఖిత్‌రెడ్డిని ఉన్నత వైద్యపరీక్షల నిమిత్తం అధికారులు మంగళవారం హైదరాబాద్‌కు తరలించారు. 'ఆంధ్రజ్యోతి' కథనం నేపథ్యంలో చిన్నారికి ప్రభుత్వ ఖర్చులతో గుండె మార్పిడి ఆపరేషన్ చేయించాలని జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డిని సీఎం కేసీఆర్ సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కొమురవెల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి చెందిన ఆస్పత్రి సిబ్బంది.. ఆంబులెన్సులో ఉదయాన్నే గ్రామానికి చేరుకున్నారు. తల్లిదండ్రులు బోకూరి బాల్‌రెడ్డి, లావణ్యతో లిఖిత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తీసుకువెళ్లారు. వైద్యపరీక్షల నిర్వహణ విషయమై సంబంధిత వైద్యుడితో పాటు రెవెన్యూ అధికారిని మంగళవారం కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వైద్యశాఖ ఉన్నతాధికారులు, ఆస్పత్రుల వైద్యులతో మాట్లాడారు. గంట గంటకు లిఖిత్ రెడ్డి వైద్యపరీక్షలపై ఆయన ఆరా తీశారు. పీహెచ్‌సీ వైద్యురాలు స్వప్నిక సమక్షంలో యశోద ఆస్పత్రి వర్గాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు లిఖిత్‌రెడ్డికి వైద్యపరీక్షలు జరిపారు. అనంతరం వైద్యశాఖ, ఉన్నతాధికారుల సూచన మేరకు నిమ్స్‌కు తరలించారు. అక్కడి వైద్య నిపుణులతో మాట్లాడి ఇతర వైద్యపరీక్షల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. రెండు మూడు రోజులపాటు వైద్య పరీక్షలు జరిపిన క్రమంలో శనివారం అనస్తీషియా వైద్యనిపుణులు బాలుడిని పరీక్షించనున్నారు. ఫలితాలకు అనుగుణంగా మంగళవారం వైద్యనిపుణుల బృందం సమావేశమై గుండె మార్పిడి ఆపరేషన్ విషయాన్ని నిర్ధారించనున్నారు.



కొమురవెల్లి పీహెచ్‌సీ అంబులెన్సులో హైదరాబాద్‌కు వెళుతున్న లిఖిత్‌రెడ్డి, తల్లిదండ్రులు



పందిరిసాగు విధానంలో లింగారెడ్డి చేపట్టిన తీగజాతి కూరగాయలు



బొప్పాయి తోట



బీరకాయల్ని సంచుల్లో నింపుతున్న కూలీలు

సేద్యం

మెలకువలతో సాగు..

లాభాలు బాగు

- తైవాన్ బొప్పాయి, పందిరిసాగు పద్ధతిలో కూరగాయలను పండిస్తూ మంచి రాబడులు సాధిస్తున్న రైతు
- ఆదర్శంగా నిలుస్తున్న అన్నదాత నలుసాని లింగారెడ్డి
- ప్రభుత్వం నుంచి చేయూత అంతంత మాత్రమే

మద్దూరు : చిన్నసన్నకారు రైతులు తక్కువ వ్యవసాయ భూమిలోనే సాధ్యమైనంత మేర ఎక్కువ దిగుబడి సాధించేలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా ఉద్యాన పంట అయిన బొప్పాయితో పాటు కొన్ని కూరగాయాలను పందిరి సాగు విధానంలో పండిస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నారు. అలాంటి వారి మార్గంలోనే వెళ్తున్నారు మద్దూరు మండలం రేబర్తి గ్రామానికి చెందిన రైతు నలుసాని లింగారెడ్డి. 3 ఎకరాల్లో బొప్పాయి, మరో 3 ఎకరాల్లో పందిరిసాగు విధానంతో కూరగాయల సాగు ఆయన చేపట్టారు. మేలైన యాజమాన్య పద్ధతులననుసరించి అధిక లాభాలు అర్జిస్తున్నారు. పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. కాగా ఈ విధానం నేడు రైతులకు ఆర్థికంగా సత్ఫలితాలను అందిస్తోంది. నాణ్యమైన పంట ఉత్పత్తులతో పాటు అధిక దిగుబడుల్లోనూ గణనీయమైన వృద్ధి కన్పిస్తుండటంతో ఉద్యానశాఖ శాశ్వత పందిర్ల పథకం కింద రైతులకు రాయితీలు అందిస్తోంది. ఎకరాకు రూ. 2 లక్షలు పందిరిసాగుకు ఖర్చవుతోంది. 50 శాతం ఖర్చు ఉద్యాన శాఖ అందజేస్తుంది. గరిష్టంగా 2.5 ఎకరాలకు సబ్సిడీ పొందే వీలుంది.

తైవాన్ సాగుతో మంచి లాభాలు

బొప్పాయి సాగు.. రైతులకు లాభాల పంట పండిస్తుంది. మేలైన యాజమాన్యం పాటించిన తోటల్లో రైతుకు ఎకరాకు 40 నుంచి 50 టన్నుల దిగుబడి వస్తుంది. ఇతర పండ్ల తోటల కన్నా బొప్పాయి సాగులో మెరుగైన రాబడి వస్తోంది. తైవాన్ రకాల రాకతో సాగు రూపురేఖలు మారిపోయాయి. ఈ రకానికి దేశీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. బొప్పాయి సాగులో 90 శాతం ఈ తైవాన్ రకం ఆక్రమించింది. ఇక రైతు లింగారెడ్డి ముందుగా 3 ఎకరాలకు సరిపడా తైవాన్ బొప్పాయి సీడ్ తెచ్చుకున్నారు. సొంతంగా నర్సరీ ఏర్పాటు చేసుకుని అందులో మొక్కల్ని పెంచారు. 45 రోజుల తర్వాత సిద్ధం చేసుకున్న భూమిలో ఎకరాకు 1024 మొక్కల చొప్పున 3 ఎకరాల్లో నాటారు. తోట సాగుకు డ్రిప్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు. మొక్కలకు కావాల్సిన ఎరువుల్ని డ్రిప్ పద్ధతుల ద్వారా అందిస్తూ వైరస్ తెగుళ్ల సోకకుండా పలు జాగ్రత్తలు పాటిస్తున్నారు. ఎకరానికి రూ. 2 లక్షల ఆదాయం అందివస్తుండటంతో పాటు రూ. 35 వేల నుంచి రూ. 40 వేల సాగు ఖర్చు వస్తుందన్నారు. ప్రతి 15 రోజులకు కోత అందివస్తుండటంతో హైదరాబాద్ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు.

పందిరిసాగుతో అధిక దిగుబడులు

పాదుజాతి కూరగాయలు నేలమీద సాగుచేస్తే గాలి వెలుతురు సోకక చీడపీడల బెడద ఎక్కువై దిగుబడి అంతంత మాత్రంగానే ఉంటుంది. వర్షాలు అధికంగా ఉన్న సందర్భాల్లో పంటలపై ఆశలు వదులుకోవాల్సి వస్తుంది. కానీ పందిరిసాగు విధానంతో ఆ సమస్యలుండవు. మొక్కలు ఆరోగ్యమైన పెరుగుదలతో పాటు దిగుబడి గణనీయంగా పెరుగుతుంది. కాగా లింగారెడ్డి 3 ఎకరాల్లో పందిరిసాగు చేపట్టి తీగజాతి బీర, కాకరవంటి కూరగాయలు పండిస్తున్నాడు. పందిరిసాగు విధానంలో కూలీల కొరతతో పాటు డ్రిప్ పద్ధతి, మల్చింగ్ విధానంతో కలుపు లేకుండా ఉంటుందని ఆయన చెబుతున్నాడు. వారవారం కూరగాయల్ని కోసి దగ్గర్లోని మార్కెట్‌కు తరలిస్తూ హోల్‌సేల్‌గా మారు వ్యాపారులకు కిలోకు రూ. 30 చొప్పున విక్రయిస్తున్నట్లు తెలిపారు. నీటిని పొదుపుగా వాడుకుంటూ ఎరువుల్ని సమర్థంగా వాడుకునే వీలుంటుందన్నారు. తక్కువ నీటితో ఎక్కువ పంటల్ని సాగుచేసుకోవచ్చుంటున్నారు. ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణలు చేపడితే చాలా కాలం పంట దిగుబడులు పొందవచ్చుంటున్నాడు లింగారెడ్డి.

సబ్సిడీ కోసం దరఖాస్తు చేసినా అందలేదు



వరంగల్ జిల్లాలో ఉన్నప్పుడు ఉద్యానశాఖకు పందిరిసాగుకు సబ్సిడీ కోసం దరఖాస్తు చేసుకున్నా. అయితే జిల్లాలు మారడంతో సిద్దిపేట జిల్లాలోకి మద్దూరు మండలం చేరిది. ఇక్కమళ్లీ ఉద్యానశాఖ అధికారుల జాడ తెల్సుకుని దరఖాస్తు చేశా. వరంగల్ జిల్లా నుంచి అక్కడ సబ్సిడీ తీసుకోనట్టుగా నో డ్యూ సర్టిఫికెట్ తెమ్మన్నారు. కార్యాలయాల చుట్టూ తిరిగినా లబ్ధి చేకూరలేదు. పందిరి విధానంతో సాగు చేపట్టే రైతులకు అధికారులు సబ్సిడీ అందజేస్తే మరింత మంది ఈ సాగు చేపట్టడానికి ముందుకు వస్తారు. ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తున్నా అధికారులు కనికరించకపోవడం బాధాకరం.

- లింగారెడ్డి, రైతు

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు ఉద్యమిస్తాం

ఉద్యోగపర్వం

- పాండు, పౌర సరఫరాల హమాలీ సంఘం నాయకుడు



నారాయణఖేడ్ : పౌర సరఫరాల హమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు ఉద్యమిస్తాం. కొన్ని దశాబ్దాలుగా పౌర సరఫరాల శాఖలో హమాలీ కార్మికులుగా చాలామంది విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పని చేసిన మేరకే హమాలీ ఇస్తున్నారు. అలా కాకుండా తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ప్రతి నెలా వేతనం ఇవ్వాలి. ప్రజాపంపిణీ పథకాన్ని ఆహార భద్రతా చట్టంగా అమలు చేయాలి. ప్రస్తుతం చౌక ధరల దుకాణాల ద్వారా కేవలం బియ్యం మాత్రమే సరఫరా చేస్తున్నారు. అలా కాకుండా 14 రకాల నిత్యావసరాలను సరఫరా చేయాలి. ప్రభుత్వం ప్రస్తుతం అవలంబిస్తున్న విధానాలతో హమాలీలు వీధిన పడే పరిస్థితి నెలకొంది. అందువల్ల ఉద్యోగులుగా గుర్తించడమే కాకుండా రూ.10 వేల బోనస్ ఏటా ఇవ్వడమే కాకుండా 50 సంవత్సరాలు వయస్సు పైబడిన వారికి ప్రతి నెల రూ.3 వేల పెన్షన్ ఇవ్వాలి. డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలి.

ఆలయంలో దర్శనమయ్యాక కూర్చొని లేస్తేనే ఫలితం

- గురుజ్యోష్, పురోహితుడు



నారాయణఖేడ్: ఆలయంలో దేవుడిని దర్శించుకున్నాక తీర్థ ప్రసాదాలు స్వీకరించి శఠగోపాన్ని తలపై పెట్టించుకున్న అనంతరం ఆలయం ఆవరణలో కొద్దిసేపు కూర్చోవాలి. ఇలా చేస్తేనే దేవాలయానికి వచ్చిన ఫలితం దక్కుతుంది. ఆలయంలో భగవంతున్ని ప్రశాంతత , పుణ్యం కోసం దర్శించుకుంటాం. దర్శనం తరువాత కొద్ది సేపు ఆలయంలో ప్రశాంతతో కూర్చొని దేవుడిని స్మరించుకోవాలి. అప్పుడే మనం చేసే పనుల్లో తప్పుఒప్పుల గురించి ఆలోచించగల్గుతాం. దీంతో సరియైన మార్గాన్ని ఎంచుకొని ముందుకు సాగుతాం. అందువల్ల దేవాలయంలో దేవుడిని దర్శించుకున్నాక ఒకట్రెండు నిమిషాలు కళ్లుమూసుకొని దేవుడిని తలచుకుంటే చేస్తే మంచి ప్రయోజనాలు కలుగుతాయి.



హుస్నాబాద్ ఎమ్మెల్యే కాన్వాయ్‌లో ప్రమాదం

• ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి బోల్తాపడిన ఎస్కార్ట్ వాహనం • భార్యాభర్తలకు తీవ్ర గాయాలు, భార్య పరిస్థితి విషమం

హుస్నాబాద్/హుస్నాబాద్ రూరల్: హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌కు ఎస్కార్ట్‌గా వస్తున్న పోలీసు వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో భార్యభర్తలతో పాటు ఏఎస్ఐ గాయాల పాలయ్యారు. మహిళ పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. మంగళవారం ఎమ్మెల్యే సతీష్‌కుమార్ హుస్నాబాద్‌లో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీకి హన్మకొండ నుంచి వస్తున్నారు. ఎమ్మెల్యేకు ఎస్కార్ట్‌గా వస్తున్న పోలీసు బోలేరో వాహనం హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ క్రాసింగ్ చేరుకోగానే హుస్నాబాద్ నుంచి టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై తమ స్వగ్రామమైన అక్కన్నపేట మండలం మల్లంపల్లికి వెళ్తున్న జక్కుల చంద్రయ్య, వెంకటమ్మ దంపతులు సడెన్‌గా తమ వాహనాన్ని క్రాస్ చేశారు. ఎక్సెల్‌ను తప్పించే దుకు ప్రయత్నించగా పోలీసు జీపు వెనుక భాగం ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి పల్టీ కొట్టింది. దీంతో చంద్రయ్య, వెంకటమ్మ ఎగిరిపడడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. బోల్తాపడిన వాహనంలో ఉన్న ఏఎస్ఐ మోతీరాం, డ్రైవర్ రవీందర్ గాయపడ్డారు. ఎస్కార్ట్ వెనుక వాహనంలో ఉన్న ఎమ్మెల్యే, వెంటనే మరో పోలీసు వాహనాన్ని రప్పించి క్షతగాత్రులను హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా, ప్రమాదంలో వెంకటమ్మ కాలు విరిగిపోయింది.


ఆందోళనకు గురికావడంతో హుస్నాబాద్ ఎమ్మెల్యేకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం


తీవ్రంగా గాయపడిన వెంకటమ్మ

కాలి బొటన వేలు పూర్తిగా దెబ్బతింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యాధికారి సౌమ్య ఎమ్మెల్యేకు చెప్పడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, అధికారులు అధిక సంఖ్యలో ప్రభుత్వాఆసుపత్రికి తరలి వచ్చి ఎమ్మెల్యేను సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్కర్ట్ వాహనం సైరన్ వేసుకొని వస్తున్నప్పటికీ గ్రహించకుండా ద్విచక్ర వాహనంపై వస్తున్న వారు క్రాస్ చేశారని ఎమ్మెల్యే తెలిపారు. జీపు డ్రైవర్ సమయస్ఫూర్తిగా వ్యవహరించి వారిని తప్పించే ప్రయత్నంలో సడన్ బ్రేక్ వేయగా జీపు పల్టీ కొట్టిందని తెలిపారు. సంఘటనను కళ్లరా చూసి తీవ్ర ఆందోళనకు గురయ్యాయని ఎమ్మెల్యే అన్నారు. ఆందోళనకు గురైన ఎమ్మెల్యేకు వైద్యం అందించారు.

డ్రైవర్‌పై కేసు నమోదు

ఎమ్మెల్యేకు ఎస్కార్ట్‌గా వస్తున్న పోలీసు వాహన డ్రైవర్ రవీందర్ నిర్లక్ష్యంతోనే ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టి భార్యాభర్తలు గాయపడేందుకు కారణమయ్యాడని చంద్రయ్య, వెంకటమ్మ బంధువుల ఆరోపించారు. వారి ఫిర్యాదుమేరకు రవీందర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సంజయ్ తెలిపారు.

బైకులు, చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్టు

• 23 వాహనాలు, బంగారు గొలుసు స్వాధీనం


పోలీసులు అరెస్టు చేసిన నిందితులు

జిన్నారం: బైకులు, చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను జిన్నారం పోలీసులు అరెస్టు చేసి 23 ద్విచక్ర వాహనాలు, మూడు తులాల బంగారంను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం జిన్నారం పోలీస్‌స్టేషన్‌లో సీఐ వెంకటేశం, ఎస్ఐలు శ్రీనివాస్‌గౌడ్, ప్రశాంత్, రాజేష్‌నాయక్ కేసు వివరాలను వెల్లడించారు. మంగళవారం ఉదయం సర్కిల్ పరిధిలోని కానుకుంటలో వాహనాల తనిఖీ చేస్తుండగా, ఇద్దరు వ్యక్తులు పారిపోయే క్రమంలో సోలక్‌పల్లి గ్రామానికి చెందిన నీరుడి గంగారాం, గంగపుత్ర మధును పట్టుకున్నామని తెలిపారు. వారిని విచారించగా ద్విచక్ర వాహనాలు, బంగారం గొలుసులు, సైకిళ్లను చోరీ చేస్తున్నట్లుగా బయట పడిందన్నారు. వీరిద్దరు మల్లేశం అనే వ్యక్తి ఆధ్వర్యంలో మూడు నెలల క్రితం యాదగిరిగుట్ట వద్ద మూడు తులాల బంగారం గొలుసును అపహరించారని, అదేవిధంగా గజ్వేల్, పటాన్‌చెరు, హత్నూర, జిన్నారం ప్రాంతాల్లో 23 ద్విచక్ర వాహనాలు, పాఠశాల, పరిశ్రమల కార్మికుల సైకిళ్లను కూడా చోరీ చేసినట్టు తెలిపారు. వారి వద్ద నుంచి 23 ద్విచక్ర వాహనాలను, మూడు తులాల బంగారంను స్వాధీనం చేసుకొని కోర్టుకు తరలించామని సీఐ వెంకటేశం తెలిపారు. ఈ కేసులో చురుకుగా వ్యవహరించిన కిషోర్ అనే కానిస్టేబుల్‌కు రివార్డు కోసం ఉన్నతాధికారులకు సిఫారసు చేశామని సీఐ తెలిపారు. కాగా ప్రధాన నిందితుడు మల్లేశం పరారీలో ఉన్నట్లు వారు పేర్కొన్నారు.

రైలు కింద పడి మహిళ మృతి

జహీరాబాద్: రైలు కింద పడి వల్లపు వెంకటమ్మ(39) అనే మహిళ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు వికారాబాద్ రైల్వే ఎస్ఐ వెంకట్ రాంనాయక్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం బాగారెడ్డిపల్లికి చెందిన వెంకటమ్మ పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలోని ఔరంగాబాద్-హైదరాబాద్ రైలు కిందపడి మృతి చెందిందన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామన్నారు.

ఏఎస్ఐ పదవీ విరమణకు హాజరైన డీఎస్పీ


ఏఎస్ఐ ముస్తాక్ అహ్మద్‌కు శాలువా కప్పి సన్మానిస్తున్న డీఎస్పీ తిరుపతన్న, పోలీస్ సిబ్బంది

కొండాపూర్: కొండాపూర్ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ ముస్తాక్ అహ్మద్‌కు మంగళవారం డీఎస్పీ తిరుపతన్న శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్తాక్ అహ్మద్ పోలీసు శాఖలో చేసిన సేవలు అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీఐలు రఘు, వెంకటేశ్వర్లు, క్రిష్ణ కిషోర్, ఎస్ఐలు బాలస్వామి, కోటేశ్వర్‌రావు, మునిపల్లి, కొండాపూర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఏడుపాయల్లో గుర్తు తెలియని శవం లభ్యం

పాపన్నపేట: ఏడుపాయల్లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన మంగళవారం వెలుగుచూసింది. ఎస్ఐ నర్సింలు కథనం మేరకు ఏడుపాయల్లోని ఆలయ సన్నిధి ప్రాంతంలో నీటి మడుగులో గుర్తు తెలియని శవం తేలియాడుతున్న విషయాన్ని ఆలయ సిబ్బంది గుర్తించింది. మృతుడు యాచకుడిగా అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుని ఎడమ భుజంపై నాగపాము పచ్చబొట్టు, కుడి చేతి భుజంపై శంకరుడి పచ్చబొట్టు ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


గుర్తుతెలియని మృతదేహం

రెడ్డీస్ ల్యాబ్‌లో కొమురవెల్లివాసి దుర్మరణం

• గాయపడి చికిత్స పొందుతూ మృతి

జిన్నారం/చేర్యాల: బొల్లారంలోని ప్రముఖ ఫార్మా కంపెనీ రెడ్డీస్ యూనిట్-3 ల్యాబ్‌లో సోమవారం రాత్రి గ్యాస్ రియాక్టర్ పేలి సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలానికి చెందిన సార్ల మహేశ్(20) గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు జిన్నారం సీఐ సతీష్ రెడ్డి తెలిపారు. కొమురవెల్లికి చెందిన సార్ల శ్యామల-మల్లయ్య రెండో కుమారుడైన మహేశ్ ఏడాది న్నర క్రితం రెడ్డీస్ ల్యాబ్‌లో ఉద్యోగంలో చేరాడు. రోజువారీ లాగే సోమవారం రాత్రి విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో ల్యాబ్ లోని గ్యాస్ రియాక్టర్ పేలింది. గాయాలపాలైన ముగ్గురిని ఆసుపత్రిలో చేర్పగా మహేశ్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలిసిన మహేశ్ కుటుంబసభ్యులు హైదరాబాద్‌కు వెళ్లారు. యాజమాన్యంతో మాట్లాడి పోస్టుమార్టం నిర్వహింపచేసిన అనంతరం మృత దేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చారు. కాగా, ప్రమాదంలో గాయపడ్డ మరో కార్మికుడు వెంకటరమణ చికిత్స పొందుతుండగా, శ్రీనాథ్ అనే కార్మికుడు డిశ్చార్జి అయినట్లు జిన్నారం సీఐ సతీష్‌రెడ్డి తెలిపారు.



మహేశ్ (పాతఫొటో), మృతదేహం

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

కొండపాక: కొండపాక మండలం దుద్దెడ శివారులో దర్గా కమాన్ సమీపంలో రాజీవ్ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కోహెడకు చెందిన శ్రీనివాస్‌రెడ్డి అనే వ్యక్తి మోటార్ సైకిల్‌పై సిద్దిపేటకు వెళ్తుండగా అదుపు తప్పి కిందపడ్డాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి.


అత్తింటి వేధింపులతో వివాహిత ఆత్మహత్య

పుల్‌కల్: అదనపు కట్నం కోసం అత్తింటివారి వేధింపులను తాళలేక ఓ వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నదని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన లావణ్య (21) సోమవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఇంట్లో పురుగుల మందు తాగిందని, ఈ విషయాన్ని గుర్తించిన కుటుంబీకులు హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిందని పేర్కొన్నారు. హత్నూర మండలం నవాబ్‌పేటకు చెందిన చంద్రశేఖర కూతురు లావణ్యను మూడు సంవత్సరాల క్రితం పుల్‌కల్ మండలం బస్వాపూర్‌కు చెందిన దుర్గేశ్‌తో అన్ని కట్నకానులు ఇచ్చి వివాహం జరిపించినట్లు ఎస్ఐ వివరించారు. కొంత కాలంగా రూ.25 వేల అదనపు కట్నం తీసుకురావాలని లావణ్యను భర్త దుర్గేశ్‌తో పాటు అత్త, మామ వేధింపులకు గురి చేశారని తెలిపారు. మృతురాలి తల్లి చంద్రశేఖర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామన్నారు.


లావణ్య మృతదేహం

నేడు గోపాలకృష్ణమూర్తి సంస్మరణం

సిద్దిపేట కల్చరల్: సుప్రసిద్ధ సంస్కృతాంధ్ర పండితులు కాసుల గోపాల కృష్ణమూర్తి సంస్మరణ కార్యక్రమాన్ని నేడు సిద్దిపేట జిల్లాలోని కొండపాక మండలం కుకునూరుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఆయన అభిమానులు మంగళవారం తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గోపాలకృష్ణమూర్తికి సోమవారం దశాహం, మంగళవారం ఏకాదశాహం కార్యక్రమాలు నిర్వహించామని, బుధవారం ద్వాదశాహం కార్యక్రమాలు ఆయన స్వగృహంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్కృతం, తెలుగు భాషల్లో మంచి పట్టున్న కాసుల గోపాలకృష్ణమూర్తి ఎన్నో సంస్కృత గ్రంథాలను అనువదించారు. పురాణ కాల పత్రాల్లోని అంశాలను కూడా అనువదించి భాషాభిమానుల ముందుంచిన గొప్ప వ్యక్తి కాసుల గోపాలకృష్ణమూర్తి అని వారు కొనియాడారు. గోరఖ్‌పూర్‌లోని గీతా ప్రెస్‌కు కూడా ఆయన సేవలందించారని తెలిపారు.


గోపాల కృష్ణమూర్తి (పాతఫొటో)

అక్రెడిటేషన్ లేని జర్నలిస్టులకూ హెల్త్ కార్డులు

•16 లోగా దరఖాస్తులకు ఆహ్వానం

సంగారెడ్డి టౌన్ : జిల్లాలో వివిధ పత్రికలు, ఛానళ్లలో పలు హోదాల్లో పని చేస్తున్న అక్రెడిటేషన్ కార్డులు లేని వర్కింగ్ జర్నలిస్టులు, రిటైర్డ్ జర్నలిస్టుల నుంచి హెల్త్‌కార్డుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పౌరసంబంధాల అధికారిణి ఎం.యామిని ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన నాన్ అక్రెడేటెడ్ వర్కింగ్ జర్నలిస్టులు, రిటైర్డ్ జర్నలిస్టులు ఈ నెల 16లోగా సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్‌కుగాని, జిల్లా పౌరసంబంధాల అధికారికిగాని తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. అక్రెడిటేషన్ లేని జర్నలిస్టులు, రిటైర్డ్ జర్నలిస్టులు సంబంధిత శాఖ వెబ్ సైట్ నుంచి కాని, డీపీఆర్వో కార్యాలయం నుంచి కాని దరఖాస్తులు పొందవచ్చన్నారు. నాన్ అక్రెడిటేషన్ వర్కింగ్ జర్నలిస్టులు దరఖాస్తుపై తమ సంస్థ ఎడిటర్, లేదా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, బ్యూరోచీఫ్, ఎడిషన్ ఇన్‌చార్జిలలో ఒకరి సంతకంతో ధ్రువీకరణ తీసుకుని నిర్ణీత గడువులోగా దరఖాస్తులను అందజేయాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తుతో పాటు తమ గుర్తింపు కార్డు, నియామక పత్రం తదితర ఆధారాలను జత చేయాలని సూచించారు. రిటైర్డ్ జర్నలిస్టులకు సంబంధించి 58 సంవత్సరాల పైబడిన వారు అర్హులని ఆమె సూచించారు.

నట్టల నివారణపై ప్రత్యేక దృష్టి

• ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి మోతి



మాట్లాడుతున్న ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి మోతి

కంది : నట్టల నివారణ కోసం ప్రత్యేక దృష్టి సారించాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్టు అధికారి మోతి సూచించారు. ఈనెల 10వ తేదీన నిర్వహించనున్న జాతీయ నూలిపురుగుల (నట్టల) నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కంది గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మోతి మాట్లాడుతూ నట్టల నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రతి ఒక్కరు అవగాహన కల్పించుకోవాలన్నారు. 10వ తేదీన బడి, బడిబయటి పిల్లలకు నివారణ ఆన్‌ఫెన్‌డెజోన్ మాత్రలు వేయాలన్నారు. ఒకటి నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఈ మాత్రలు వేయాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. 1 నుంచి 2 ఏళ్లలోపు పిల్లలకు సగం మాత్ర, రెండునుంచి 19ఏళ్లలోపు పిల్లలకు ఒక మాత్ర వేయాలన్నారు. 10వ తేదీన వేయించుకోని పిల్లలకు 23న వేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సూచించిన తేదీలలో ఖచ్చితంగా మాత్రలు వేసి పిల్లలను సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. నట్టల నివారణ కోసం తీసుకునే జాగ్రత్తలపై ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి మోతి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వైద్యురాలు ప్రత్యూష, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పుష్ప, రోజా, హెచ్‌ఈవో లక్ష్మీనారాయణ,అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నిరాశలో గులాబీ దళం

• నియోజకవర్గాల పెంపు లేనట్టేనా ?

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి)

నియోజకవర్గాల పునర్విభజన ఇప్పట్లో జరగకపోవచ్చన్న వార్తలతో జిల్లాలో ప్రధానంగా టీఆర్‌ఎస్ నాయకులు ఒకింత నిరాశకు లోనయ్యారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రాష్ట్రంలో 34 నియోజకవర్గాలను పెంచాల్సి ఉన్నది. ఈ రకంగా రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలకుగానూ ఒక్కో లోక్ సభ నియోజకవర్గంలో రెండేసి చొప్పున అసెంబ్లీ నియోజకవర్గాలు పెరుగుతాయని టీఆర్‌ఎస్ అధినాయకత్వం తమ క్యాడర్‌కు సంకేతాలిచ్చింది. అంతేగాక ఇందుకు సంబంధించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో బిల్లు పెట్టవచ్చని గత నెలలో ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ సమావేశంలోనే పేర్కొనడం నాయకులలో ఉత్సాహం నింపింది. అయితే వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గాల పెంపు ప్రక్రియ పూర్తి చేయడం సాధ్యం కాదని ఇటీవలే ఢిల్లీలో తనను కలిసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ప్రధాని మోదీ అన్నట్టు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అలాగే నియోజకవర్గాల పెంపు ఇప్పట్లో సాధ్యం కాదని కేంద్రహోంశాఖ మంగళవారం స్పష్టం చేసింది.దీంతో ఉమ్మడి మెదక్ జిల్లాలోని టీఆర్‌ఎస్‌కు చెందిన పలువురు నాయకులు అసంతృప్తికి గురయ్యారు.

అవకాశాలకోసం ఎదురు చూపులు

నియోజకవర్గాల పునర్విభజన జరిగి, కొత్త నియోజకవర్గాలు పెరిగితే తమకు అవకాశాలు వస్తాయని ఉమ్మడి జిల్లాలోని అన్ని పార్టీల నాయకులు ఆశించారు. వీరిలో ముఖ్యంగా అధికారంలో ఉన్న టీఆర్‌ఎస్ నాయకులే ఎక్కువగా ఉన్నారు. ప్రస్తుత రాజకీయాలలో టీఆర్‌ఎస్ ఊపుమీద ఉన్నందున ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తే విజయం సాధించవచ్చని ఆయా నాయకులు బలంగా నమ్ముతున్నారు. ఆ రకంగా మెదక్ లోక్‌సభ నియోజవకర్గం పరిధిలో నర్సాపూర్, పటాన్‌చెరు, సంగారెడ్డి నియోజకవర్గాలు విడిపోయి, వీటితో పాటు కొత్తగా రెండు నియోజకవర్గాలు ఏర్పడనున్నాయని టీఆర్‌ఎస్ నాయకత్వం భావించింది. కొత్తగా ఏర్పడనున్న నియోజకవర్గాల నుంచి టీఆర్‌ఎస్ తరపున పోటీ చేసేందుకు తూప్రాన్, నర్సాపూర్, బొల్లారం, రామచంద్రాపురం ప్రాంతాలకు చెందిన పలువురు ముఖ్యనాయకులు కొంతకాలంగా ప్రయత్నాలలో ఉన్నారు. వీరందరూ తమ అనుచరులను కాపాడుకుంటూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు. అంతేగాక తమ తమ ప్రాంతాలలో జరిగే పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలలో వీరు చురుకుగా పాల్గొంటున్నారు. ఇటువంటి పరిస్థితులలో వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గాల పెంపు సాధ్యం కాదన్న వార్తలతో ఆయా నాయకులందరూ అయోమయంలో పడిపోయారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్, టీడీపీల నుంచి ముఖ్యనాయకులను చేర్చుకున్న క్రమంలోనూ త్వరలో జరగనున్న నియోజకకవర్గాల పెంపులో మీకే అవకాశాలు ఇస్తామని కూడా టీఆర్‌ఎస్ నాయకత్వం భరోసా ఇచ్చింది. ప్రస్తుత పరిణామాలతో ఆయా నాయకులను చేర్చుకున్న టీఆర్‌ఎస్ నాయకత్వం కూడా సమాధానం చెప్పలేని పరిస్థితులలో ఉన్నట్టు తెలుస్తున్నది.

ఎస్సీ రిజర్వేషన్ మారుతుందని...

ఇలా ఉండగా, నియోజకవర్గాల పునర్విభజనలో అందోలు నియోజకవర్గం ఎస్సీ రిజర్వేషన్ మారుతుందని అక్కడి టీఆర్‌ఎస్ నాయకులు భావించారు. జహీరాబాద్ లోక్‌సభ పరిధిలో ఉన్న ఈ నియోజకవర్గం ఉన్నది. అయితే ఈ నియోజకవర్గ పరిధిలో సంగారెడ్డి, మెదక్, బోధన్, కామారెడ్డి జిల్లాలకు చెందిన ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. నియోజకవర్గాల పునర్విభజనలో వీటితో పాటు కొత్తగా ఏర్పడనున్న రెండు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎస్సీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు మార్చనున్నారు. ఆ రకంగా ఇప్పుడు ఎస్సీ రిజర్వేషన్‌కు ఉన్న అందోలు నియోజకవర్గం మారుతుందని టీఆర్‌ఎస్ నాయకత్వం అక్కడి ముఖ్యనాయకులకు సమాచారం ఇచ్చినట్టు తెలిసింది.

దాంతో రానున్న ఎన్నికలలో పోటీ చేసేందుకు టీఆర్‌ఎస్ నాయకుడొకరుసదరు నాయకుడు కారులో వెళుతున్న సమయంలోనూ ప్రజలు కనిపిస్తే అద్దం తెరిచి, మరీ దండం పెట్టి ముందుకు సాగుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో ఇపుడు నియోజకవర్గాల పునర్విభజన లేదనే సంకేతాలతో ఆయా నాయకులు ఆందోళన చెందుతున్నారు.

సాఫ్ట్‌వేర్ సంస్థల ఏర్పాటుకు రైతులు సహకరించాలి

• జేసీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి

రామచంద్రాపురం: కొల్లూరు గ్రామంలో సాఫ్ట్‌వేర్ సంస్థల ఏర్పాటుకు రైతులు సహకరించాలని జేసీ డాక్టర్ వాసం వెంకటేశ్వర్లు, ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం గ్రామంలోని ప్రభుత్వ సర్వే నంబరు 203లో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. అధికారులు చేపడుతున్న సర్వేను జేసీ, ఆర్డీవోలు పరిశీలించారు. 203 సర్వే నంబరులోని 94 మంది రైతులు తమ అసైన్డ్ భూములను తిరిగి ఇవ్వడానికి అంగీకరించారని తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. తిరిగి ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేసిన రైతుల భూముల సర్వేను చేపడుతున్నట్టు తహసీల్దార్ జేసీ, ఆర్డీవోలకు వివరించారు. సర్వేలో అధునాతన డీజీపీఎస్ యంత్రాన్ని వినియోగిస్తున్నట్టు వివరించారు. సర్వేలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనసాగిస్తున్నామని తహసీల్దార్ పేర్కొన్నారు.

203 సర్వే నంబరులోని అసైన్డ్ భూములకు సంబంధించిన రికార్డులను జేసీ, ఆర్డీవోలు పరిశీలించారు. ఈ సందర్భంగా కొందరు గ్రామస్థులు గ్రామంలో శ్మశానవాటికకు స్థలం లేదని శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని అధికారులను కోరారు. పరిశీలిస్తామంటూ జేసీ, ఆర్డీవోలు హామీ ఇచ్చారు.

తెలంగాణ విమోచన కమిటీ జిల్లా చైర్మన్‌గా మురళీధరరెడ్డి

సంగారెడ్డి అర్బన్ : తెలంగాణ విమోచన కమిటి జిల్లా చైర్మన్‌గా సంగారెడ్డి పట్టణానికి చెందిన జె.మురళీధరరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మురళీధరరెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లి సీఎం కేసీఆర్‌కు కనువిప్పు కలిగేలా ఉద్యమించనున్నామని తెలిపారు. తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ లీగల్‌సెల్ కోకన్వీనర్ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్.చంద్రశేఖర్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కసిని వాసు, పట్టణ అధ్యక్షుడు మందుల నాగరాజు, కౌన్సిలర్లు నాయికోటి రమేశ్, శ్రీపతి రావు, శ్రీరాంవెంకట్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయ్, పవన్, నాయకులు నవీన్‌యాదవ్, మహేశ్ చారి, ఆంజనేయులు పాల్గొన్నారు.



మురళీధరరెడ్డికి నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి

వరికి కాండం తొలిచే పురుగుతో ప్రమాదం

• వ్యవసాయ శాఖ అధికారిణి శైలజ

సంగారెడ్డి టౌన్ : ప్రస్తుత సీజన్‌లో వరికి కాండం తొలిచే పురుగుతో ప్రమాదం పొంచి ఉందని వ్యవసాయ శాఖ జిల్లా అధికారిణి శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పురుగు నారుమడిలో ఆశిస్తే మొక్కలు, పిలక దశలో ఆశిస్తే మొవ్వ చనిపోతుందని పేర్కొన్నారు. అంకురం నుంచి చిరుపొట్ట దశలో ఆశిస్తే వరి ఈనిన తర్వాత తెల్ల కంకులు బయటకు వస్తాయని, కంకి పాలు పోసుకోక వాడిపోతుందని తెలిపారు. చనిపోయిన మొవ్వను, తెల్లకంకిని లాగితే తేలికగా ఊడి వస్తాయని వివరించారు.

నివారణ చర్యలు

వరికి కాండం తొలిచే పురుగు నివారించేందుకు నారు పీకే వారం రోజుల ముందు ఐదు సెంట్లు (200 చదరపు మీటర్లు) నారుమడికి 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను పలుచగా నీటిలో కలిపి చల్లి ఆ మడిలోనే ఇంకేటట్లు చేయాలని సూచించారు. నాటు వేయడం ఆలస్యమైనప్పుడు నారు కొనలను త్రుంచి నాటుకోవాలని, ఎకరానికి మూడు లింగాకర్షక బుట్టలు పెట్టి ప్రతి వారము బుట్టలో పడే మగ రెక్కల పురుగులను గమనించి నష్టపరిమితి స్థాయి దాటినప్పుడు మాత్రమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాన్ని పెంపొందించాలి

• జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి

పటాన్‌చెరు రూరల్ : విద్యార్థుల్లో అభ్యాసనా సామర్థ్యాన్ని పెంచాలని జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి తెలిపారు. మంగళవారం లక్డారం, చిట్కుల్ ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యాసనాభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం శిథిలావస్థలో ఉన్న పాఠశాలల భవనాలను పరిశీలించి శిథిల భవనాలలో విద్యార్థులను కూర్చోబెట్టవద్దని మండల విద్యాశాఖాధికారి రాథోడ్‌ను ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేటి నుంచి తెలంగాణలో అట్టహాసంగా ప్రారంభంకానున్న అభ్యాసనాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థికి అరవై రోజుల్లో రాయటం, చదవటం, గణిత శాస్త్ర పరిజ్ఞానంపై సామర్థ్యం పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం ఆమె మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులను అడిగి పాఠశాల పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమలో మండల విద్యాశాఖాధికారి రాథోడ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శిథిలావస్థలో ఉన్న భవనాన్ని పరిశీలిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి

సిద్దిపేట డీటీవోగా రామేశ్వర్‌రెడ్డి

సిద్దిపేట క్రైం: సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారిగా చిట్టి రామేశ్వర్‌రెడ్డి మంగళవారం నియమితులయ్యారు. ఇక్కడే ఎంవీఐగా పనిచేస్తున్న ఆయనకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఇంతకుముందు డీటీవోగా పనిచేసిన ఏసురత్నం పదవీవిరమణ పొందారు. రామేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వాహనాలకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలని, వాహనదారులు లైసెన్స్ పొందాలని సూచించారు.

బదిలీ బాధలు

- కుటుంబం ఒక చోట.. విధులు మరోచోట
- తప్పని ప్రయాణాలు.. తిండికీ ఇబ్బందే
- అనారోగ్యానికి గురవుతున్నామంటూ ఉద్యోగుల ఆవేదన

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి)
ఆర్డర్ టు సర్వ్... గతేడాది అక్టోబరులో చేపట్టిన జిల్లాల విభజన సందర్భంగా ఉద్యోగులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. కొత్త జిల్లాల నేపథ్యంలో బదిలీ అయిన ఉద్యోగులు తప్ప నిసరిగా కేటాయించిన ప్రాంతాలకు వెళ్లాల్సిందే నంటూ ప్రభుత్వం అప్పట్లో స్పష్టమైన ఆదేశాలి చ్చింది. వెళ్లకపోతే చర్యలు తప్పవంటూ హెచ్చరిం చింది. అదే సమయంలో మూడు నెలల్లో తిరిగి బది లీలు చేస్తామని ఓదార్చింది. అయితే బదిలీల సందర్భంగా ప్రభుత్వ మార్గదర్శకాలను కొన్ని శాఖల అధిపతులు తుంగలో తొక్కారు. ఇష్టారాజ్యంగా బది లీలు చేశారు. ఆర్డర్ టు సర్వ్ పేరిట ప్రభుత్వ ఆదేశాలు ఉండడంతో ఉద్యోగులు తప్పనిసరి కేటా యించిన ప్రాంతానికి వెళ్లి విధుల్లో చేరారు.

పది నెలలవుతున్నా...

ఉమ్మడి మెదక్‌ను సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలుగా ఏర్పాటైన విషయం తెలిసిందే. అప్పట్లో జిల్లా కేంద్రం సంగారెడ్డిలోని వివిధ కార్యాలయాల్లో ఉన్న సిబ్బందిని సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లా లకు ప్రభుత్వం కేటాయించింది. ఒక్కో శాఖ ఒక్కో రకంగా ఉద్యోగులను కేటాయించింది. మొత్తం ఉద్యో గుల్లో కొన్ని శాఖలు 50శాతం మందిని సంగారెడ్డి జిల్లాకు కేటాయించి, 25శాతం చొప్పున మెదక్, సిద్ది పేట జిల్లాలకు కేటాయించాయి. మరికొన్ని శాఖలు సంగారెడ్డి జిల్లాకు 40శాతం ఉద్యోగులను, 30శాతం చొప్పున మెదక్, సిద్దిపేట జిల్లాలకు కేటాయించాయి. బదిలీల సమయంలో ఆయా జిల్లాలకు చెందిన వారికి ప్రాధాన్యమివ్వాలని ప్రభుత్వం సూచించింది. అయితే రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల్లో సంగారెడ్డి జిల్లాకు చెందిన వారిని సిద్దిపేట, మెదక్ జిల్లాకు బదిలీ చేశారు. ఇలా బదిలీ అయిన ఉద్యో గుల్లో ఔట్‌సోర్సింగ్‌లో పనిచేసే వారూ ఉన్నారు. నెలకు రూ.20వేల వేతనంతో పనిచేసే ఉద్యోగులు సంగారెడ్డి నుంచి వెళ్లి, సిద్దిపేటలో పని చేయాల్సి వస్తుండడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. మూడు నెలల్లోగా బదిలీ అవుతామనే ధీమాతో కుటుంబాలను సంగారెడ్డిలోనే ఉంచి, సిద్దిపేటలో విధులు నిర్వహిస్తున్నారు. సుమారు 150కి.మీ. దూరంలోని సిద్దిపేట నుంచి ఆయా ఉద్యోగులు రెండు, మూడు రోజులకోసారి వచ్చి వెళ్తున్నారు. దీంతో వేళకు సరైన తిండి తినక, ప్రయాణాలతో అనారోగ్యానికి గురై ఆసుపత్రుల పాలవుతున్నామని పలువురు ఉద్యోగులు 'ఆంధ్రజ్యోతి'తో వాపోయారు. ఆర్డర్ టు సర్వ్ అంటూ మూడు నెలల్లో బదిలీ చేస్తా మని చెప్పి.. పది నెలలయినా పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. ఈ విషయమై ఉద్యోగ సంఘాల నాయకులు కూడా స్పందించడం లేదని వారు అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు.

బదిలీ అయిన ఉద్యోగులు

ఉమ్మడి జిల్లా కేంద్రం సంగారెడ్డిలోని 541 మంది రెవెన్యూ ఉద్యోగుల్లో 268 మందిని సంగారెడ్డి జిల్లా లోనే ఉంచారు. మెదక్ జిల్లాకు 134 మందిని, సిద్ది పేట జిల్లాకు 139 మందిని బదిలీ చేశారు. అలాగే వ్యవసాయ శాఖలో 175మందిని సంగారెడ్డి జిల్లాకు, 133 మందిని సిద్దిపేట జిల్లాకు, 95 మందిని మెదక్ జిల్లాకు పోస్టింగ్ ఇచ్చారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థలో సంగారెడ్డికి 21మందిని, మెదక్‌కు 11 మందిని, సిద్దిపేటకు 12 మందిని మార్చారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో 24 మందిని సంగారెడ్డికి, 13 మందిని మెదక్, 18 మందిని సిద్దిపేట జిల్లాకు బదిలీ చేశారు. అన్ని శాఖల్లోనూ ఇష్టారాజ్యంగా చేపట్టిన బదిలీలపై పది నెలలయినా కిమ్మనకపో వడం ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు.

అన్యాయం జరిగిన మాట వాస్తవమే


కొత్త జిల్లాల ఏర్పాటు సందర్భంగా బదిలీల్లో కొందరికి అన్యాయం జరిగిన మాట వాస్తవమే. తిరిగి బదిలీలు నిర్వహించేలా చూడాలంటూ తమ రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లాం. మా యూనియన్ నాయకులు ఈ విషయాన్ని ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లి, ప్రయత్నాలు చేస్తున్నారు.

– శివప్రసాద్, జిల్లా అధ్యక్షుడు, రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం

ఉద్యోగుల బదిలీ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. అప్పట్లో కొందరు శాఖాధిపతుల నిర్ల యాలతో ఉద్యోగులకు అన్యాయం జరిగింది. అయితే రాష్ట్ర విభజనతో ఇంకా కొన్ని రాష్ట్ర స్థాయి పోస్టులు రావాల్సి ఉంది. బదిలీ అయిన ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంఘం రాష్ట్ర నేతల ద్వారా ప్రభుత్వానికి విన్నవించాం. ప్రభు త్వం నుంచి సానుకూల స్పందన వచ్చింది. త్వరలో బదిలీ ఉత్తర్వులు రావచ్చు.

– శ్యాంరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, టీఎన్జీవో సంఘం



అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన జైపాల్‌రెడ్డితో మరో ముగ్గురు

అంతర్జాతీయ సుడోకు పోటీలకు

జైపాల్‌రెడ్డి ఎంపిక

జహీరాబాద్: మండలంలోని మల్‌చెల్మకు చెందిన డీసీసీబీ మాజీ చైర్మన్ జైపాల్‌రెడ్డి అంతర్జాతీయ సుడోకు పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయి ఎంపికలకు నిర్వహించిన అర్హత పోటీల్లో 500 మంది పాల్గొనగా అందులో కేవలం 50 మంది మాత్రమే ఎంపికైనట్లు జైపాల్‌రెడ్డి తెలిపారు. జూలై 29, 30 తేదీల్లో చెన్నైలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో నలుగురు మాత్రమే ఎంపికయినట్లు వివరించారు. అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించిన వారిలో జైపాల్‌రెడ్డితో పాటు కిషోర్‌కుమార్(చెన్నై), జయంత్ అమేటా(పూణె), హర్మీత్‌సింగ్(బెంగళూరు) ఉన్నారు. తాను ఇప్పటివరకు 8సార్లు అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధిం చానని జైపాల్‌రెడ్డి చెప్పారు. అక్టోబరులో బెంగళూరు వేదికగా అంతర్జా తీయ స్థాయి పోటీలు జరుగనున్నాయన్నారు. అక్కడ జరిగే పోటీల్లో సుమారు 60మంది వివిధ దేశాలకు చెందినవారు పాల్గొననున్నట్లు ఆయన వెల్లడించారు.

ఒకే ఒక్కడు

- సిద్దిపేట జిల్లా భారం ఏసీపీ నర్సింహారెడ్డిపైనే

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట: సిద్దిపేట కమిషనరేట్‌కు పోలీస్ అధికారుల కొరత ఏర్పడింది. గతేడాది అక్టోబరు నుంచి హుస్నాబాద్ ఏసీపీ స్థానం ఖాళీ ఉండగా నెలన్నర క్రితం గజ్వేల్ స్థానం ఖాళీ అయ్యింది. తాజాగా పోలీస్ కమిషనర్ శివకుమార్ నెలరోజులు సెలవు పెట్టారు. దీంతో భారమంతా సిద్దిపేట ఏసీపీ నర్సింహారెడ్డిపైనే పడింది.

సెలవులో సీపీ.. కీలక పోస్టులు ఖాళీ

సిద్దిపేట జిల్లా ఏర్పాటుతో పోలీస్ కమిషనరేట్ హోదా కూడా దక్కింది. తొలి కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శివకుమార్ ప్రస్తుతం నెలరో జుల పాటు దీర్ఘకాలిక సెలవుపెట్టారు. ఈ నెల1 నుంచి 30 రోజులు సెల వులో ఉంటున్నట్లు తెలిసింది. ఇన్‌చార్జి బాధ్యతలను సంగారెడ్డి ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డికి అప్పగించినట్లు సమాచారం. కరీంనగర్ జిల్లా నుంచి సిద్దిపేట జిల్లాలో విలీనమైన హుస్నాబాద్ కొత్త పోలీస్ డివిజన్‌గా ఏర్ప డింది. అప్పటి నుంచి ఇప్పటిదాకా హుస్నాబాద్‌కు ఏసీపీని నియమించ లేదు. అదే విధంగా గజ్వేల్ ఏసీపీ పోస్టు కూడా ఖాళీగానే ఉంది. ఇటీవల కుకునూరుపల్లి ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి ఆత్మహత్య విషయంలో గజ్వేల్ ఏసీపీ గిరిధర్‌ను బదిలీ చేశారు. కొత్త ఏసీపీని నేటికీ నియమించలేదు.

ఒక ఏసీపీ.. మూడు డివిజన్లు

ఏసీపీ నర్సింహారెడ్డి కొత్త జిల్లా ఆవిర్భావం నాటి నుంచి సిద్దిపేట ఏసీ పీగా పూర్తి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అదేరోజు నుంచి హుస్నాబాద్ ఇన్‌చార్జి ఏసీపీగా ఉన్నారు. ఈ రెండు డివిజన్లకు సంబంధించిన కార్యక లాపాలు, కేసుల ఛేదనలో కీలకంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. గజ్వేల్ ఏసీపీ గిరిధర్ బదిలీ అయ్యాక ఆ బాధ్యతలు కూడా నర్సింహారెడ్డే మోస్తు న్నారు. కమిషనర్ శివకుమార్ సూచనలు, ఆదేశాలతో మూడు డివిజన్లపై తనదైన ముద్ర వేశారు. తాజాగా శివకుమార్ నెలరోజుల పాటు సెలవు పెట్టడంతో మరింత భారం పడే అవకాశముంది. 3 డివిజన్లతోపాటు జిల్లాకు పెద్దన్న పాత్రను పోషించాల్సి ఉంటుంది.

భారం ఉన్నా.. బాధ్యతల్లో మిన్న

పోలీస్‌శాఖలో కౌంటర్ ఇంటలిజెన్స్ విభాగంలో సుదీర్ఘ కాలం పనిచే సిన ఏసీపీ నర్సింహారెడ్డి జిల్లాపై పూర్తి పట్టుసాధించారు. పరిశోధనాత్మక వ్యవహారాల్లో ముందుండూ పలు మిస్టరీలను ఛేదించారు. నయీం అను చరులుగా ముద్రపడిన వారిని వెలుగులోకి తెచ్చి కటకటాల్లోకి పంపిం చారు. ఇటీవల మావోయిస్టు సానుభూతిపరులుగా అంటగాగిన వాళ్లను, తుపాకులతో సహా పట్టుకున్నారు. మూడు డివిజన్లలోనూ కీలకమైన హత్యకేసులను సులభంగా ఛేదించారు. అంతర్రాష్ట్ర దొంగలను కూడా మాటువేసి సిద్దిపేట ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. సీఎం సొంత జిల్లా కావడం, మంత్రి హరీశ్‌రావు బందోబస్తు విషయంలోనూ విమర్శలు లేకుండా చూసుకుంటున్నారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం, షీ టీంను సక్రమంగా నిర్వహించడంలో కీలకంగా వ్యవహరించారు. తన కంటూ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకుని నిఘాను పటిష్ఠం చేశారు.

ప్రాజెక్టు కళకళ.. భూములు వెలవెల

- నిండుకుండను తలపిస్తున్న నల్లవాగు
- చివరి ఆయకట్టు నాలుగు గ్రామాలకు అందని నీరు
- అధికారుల పర్యవేక్షణ కరువు
- ముందు గ్రామాల రైతులు ఆడిందే ఆట

కల్హేర్: నల్లవాగు ప్రాజెక్టు... నిండు కుండను తలపిస్తోంది. కానీ చివరి ఆయకట్టు రైతులను మాత్రం వెక్కిరిస్తోంది. నిండా నీళ్లు ఉన్నా.. నీరు అందకపోవడంతో వారు కేవలం వర్షాధార పంటలనే సాగు చేస్తున్నారు. మరి కొందరు పొలాల్లో బోర్లను తవ్వకుని సాగు చేస్తున్నారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రాజెక్టు సమీప గ్రామాల రైతులు నీటిని అధికంగా వినియోగిస్తున్నారు. కాల్వల డిస్ట్రిబ్యూటరీల నుంచి నీటిని వాడుకోవాల్సి ఉన్నా.. కాల్వలకు గండి కొట్టి, పైపులు వేసుకుని నీటి చౌర్యానికి పాల్పడుతున్నారు. దీంతో చివరి ఆయకట్టు నాలుగు గ్రామాల రైతులకు అన్యాయం జరుగుతోంది.

ఉమ్మడి కల్హేర్ మండలంలో నల్లవాగు ప్రాజెక్టు ఉంది. దీని పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 1493 అడుగులు (10లక్షల ఘన అడుగులు, ఎంసీఎఫ్‌టీ) ప్రస్తుత నీటి నిల్వ 1,489 అడుగులుగా ఉంది. నల్లవాగు ప్రాజెక్టు నీటిపై ఆధారపడి ప్రస్తుతం వేసుకున్న నారుమళ్ల ఎండుదశకు చేరుకున్నాయని రైతులు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారులకు మొరపెట్టుకున్నారు. దీంతో 3వ తేదీన నాట్లు వేసుకోవడానికి ప్రాజెక్టు నీటిని విడుదల చేయనున్నారు. ఇంతవరకు భాగానేఉన్నా 15 ఏళ్లకు పైగా నీరు అందక ఆయకట్టు గ్రామాలు క్రిష్ణాపూర్, మార్డి, కల్హేర్, ఇందిరానగర్ రైతులు ఆందోళనకు గురవుతున్నారు. తాము ఎన్నిమార్లు ఉద్యమించినా సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఖరీఫ్‌లోనైనా తమ భూములకు సాగునీరు అందేలా అధికారులు కృషి చేయాలని చివరి ఆయకట్టు రైతులు కోరుతున్నారు.



కుడికాలువ ధ్వంసమైన

పర్యవేక్షణ లోపంతోనే...

ప్రాజెక్టు కుడి కాల్వ కింద 4,500ఎకరాల ఆయ కట్టు ఉంది. కాల్వకు 14 డిస్ట్రిబ్యూటరీలు, సబ్ డిస్ట్రి బ్యూటరీలు ఉన్నాయి. గతంలో ఒక్కో డిస్ట్రిబ్యూటరీకి ఒక గ్యాంగ్‌మెన్ ఉండేవారు. ప్రస్తుతం అందరూ పదవి విరమణ చేయడంతో సీజన్ వారీగా ఇతరు లను నియమిస్తున్నారు. వారికి నిర్ణయించిన మేరకు వేతనాలు చెల్లించకపోవడంతో వారు సక్రమంగా పని చేయడం లేదు. దీంతో నీటిని మొదటి గ్రామాల రైతులు విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. దీంతో పాటు డిస్ట్రిబ్యూటరీ ద్వారా వచ్చే నీటినే రైతులు వినియోగించుకోవాలి. కానీ ప్రధాన కాల్వకు గండ్లు కొట్టి పైపులు వేసుకుని, సాగునీటి చౌర్యానికి పాల్ప డుతున్నారు. ఇటాంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు తగినంత సిబ్బందిని నీటి పారుదల శాఖ నియమిం చకపోవడంతో ప్రాజెక్టులో సమృద్ధిగా నీరు ఉన్నా.. చివరి ఆయకట్టు భూముల రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

కాల్వల దుస్థితి

2005లో రూ.14 కోట్లతో నల్లవాగు ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వలను ఆధునికీకరించారు. అయినా పర్య వేక్షణ లోపంతో చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదని రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం కాల్వలు పలుచోట్ల శిథిలావస్థకు చేరడం, మరికొన్ని చోట్ల గండ్లు పడ్డాయి. దీంతో ఆయకట్టు కింద భూము లకు సక్రమంగా నీరు అందడం లేదు. వాటికి మర మ్మతులు చేయడంతోపాటు నీటి చౌర్యాన్ని అరి కడితేనే ఇబ్బందులు తొలిగిపోతాయని రైతులు కోరుతున్నారు.

ప్రాజెక్టుకు పెద్ద దిక్కుగా ఈఈ

1995లో నల్లవాగు ప్రాజెక్టు నీటి పారుదల శాఖ ఏఈగా పనిచేసిన రాములు ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఉండడం ప్రాజెక్టు రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. స్థానిక అధి కారులు ఎలా విధులు నిర్వహించినా ఈఈకి ప్రాజె క్టుపై అవగాహన ఉంది. దీంతో ఎప్పటికప్పుడు నీటి సరఫరా, మరమ్మతులు చేయించి, పర్యవేక్షిస్తూ సిబ్బందికి సూచనలిస్తుండడం విశేషం. ఇక్కడి రైతులు కూడా సాగునీటి సరఫరాలో కలిగే ఇబ్బం దులను నేరుగా ఈఈ దృష్టికి తీసుకెళ్తారు. ఆయన ఉన్నన్ని రోజులు ప్రాజెక్టు పెద్ద దిక్కుగా ఉంటు న్నారు. అనుభలేమి సిబ్బంది ఉన్నప్పటికీ ఈఈ ఎల్లవేళలా రైతులకు అండగా ఉంటున్నాడు.

కాల్వల ఆధునికీకరణకు నిధులు

నల్లవాగు ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ఆధు నికీకరణకు ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రతిపాదలు చేయగా, భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్ రావు నిధులను విడుదల చేశారు. అయితే రబీలో నీటి పారుదల శాఖ అధికారులు పూర్తి ఆయకట్టుకు నీరు అందిందని తప్పుడు నివేదికలు సమర్పించ డంతో కాలువల మరమ్మతు పనుల నిర్వహణలో జాప్యమవుతోంది. ఇటీవల గోదావరి బేసిన్ కమిష నర్, ఎస్ఈ, ఈఈలు కాల్వలను పరిశీలించారు. ఖరీఫ్ ముగిసిన తరువాత కాల్వల ఆధునీకరణకు పనులు ప్రారంభమయ్యే అవకాశముంది.

సినిమాలు

పటాన్‌చెరు	
ఎస్ఎస్‌వీ	నిన్నుకోరి
రుక్మిణి	ఫిదా
రామచంద్రాపురం	
సంగీత	ఫిదా
జ్యోతి	ఫిదా
సదాశివపేట	
జ్యోతి	ఫిదా
మహేశ్వరి	గౌతమ్‌నంద
బొల్లారం	
జ్యోతి	గౌతమ్‌నంద
సంగారెడ్డి	
నటరాజ్	గౌతమ్‌నంద
రుక్మిణి	ఫిదా
సితార	నిన్నుకోరి
జోగిపేట	
శ్రీవెంకటేశ్వర	ఫిదా

అభివృద్ధి చేయడం కేసీఆర్ సిద్ధాంతం

● రాద్ధాంతం చేయడం కాంగ్రెస్ నైజం ● అందుకే ప్రతి పనికీ అడ్డు తగులుతోంది : అందోలు ఎమ్మెల్యే బాబుమోహన్

జోగిపేట: ప్రజలు, తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందడమంటే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు గిట్టదని, అందుకే ప్రతీ అయినదానికి, కాని దానికి రాద్ధాంతం చేయడం ఆ పార్టీకి అలవాటైపోయిందని అందోలు ఎమ్మెల్యే బాబుమోహన్ విమర్శించారు. మంగళవారం ఆయన స్థానిక ట్రాన్స్‌కో డివిజన్ కార్యాలయంలో 322 మంది కంట్రాక్టు కార్మికులకు రెగ్యులరైజేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా దోచుకోవడమే తెలిసిన వీరికి, ఇప్పుడు టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలంటే గిట్టడం లేదన్నారు. ఈ పథకాలన్నీ చూసి, ప్రజలు కేసీఆర్‌కు తప్ప మరొకరికి పట్టం కట్టరేమోనన్న దుగ్ధతోనే కాంగ్రెస్ నాయకులు ఇలా ప్రతీ దానిని రాద్ధాంతం చేస్తున్నారన్నారు. ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వేయకపోతే వేయలేదని, వేస్తే అదిగో అలా చేశారేమిటి అని కువిమర్శలు చేయడం వారికి పరిపాటిగా మారిందన్నారు. అయితే ఇవన్నీ తెలిసిన కేసీఆర్ తన పనితాను చేసుకుపోతున్నారని తప్ప కాంగ్రెస్‌ను, వారి విమర్శలను లెక్కలోకి తీసుకోవడంలేదన్నారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి తనవెన్నంటి ఉన్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తానని ఎన్నికలప్పుడే హామీచ్చిన కేసీఆర్ నేడు ఒక్కొక్క విభాగాలోనూ రెగ్యులరైజేషన్‌కు శ్రీకారం చుట్టారన్నారు.



రెగ్యులరైజేషన్ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

322 మందికి రెగ్యులరైజేషన్ పత్రాలు

జోగిపేట ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని 322 మంది కంట్రాక్టు, సీఎస్‌సీలోని ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగాలను రెగ్యులరైజేషన్ చేశారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రెండు రోజులుగా సంబంధిత అభ్యర్థులందరి విద్యార్హతకు సంబంధించిన పత్రాలను అధికారులు పరిశీలించారు. వీరందరికీ ఎమ్మెల్యే బాబుమోహన్, ట్రాన్స్‌కో డీ.ఈ. శ్రీనివాస్ ఉద్యోగ రెగ్యులరైజేషన్ పత్రాలను అందజేశారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

తమ ఉద్యోగాలను రెగ్యులరైజేషన్ చేయడంతో కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఎమ్మెల్యే బాబుమోహన్ కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాగభూషణం, ట్రాన్స్‌కో డీ.ఈ. శ్రీనివాస్, ఏడీఈ నాగరాజు, యాదగిరి, కృష్ణదేవరాయ, ఎంపీడీవో కరుణశీల, తహసీల్దారు నాగేశ్వర్ రావు, కౌన్సిలర్లు అల్లె శ్రీకాంత్, భవానీ నాగరత్నం గౌడ్, నాయకులు వెంకటేశం, గోపాల్, అనిల్, అనిల్ రాజ్, శేరి మాణిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

5న గోదాంను ప్రారంభించనున్న హరీశ్‌రావు



గోదాం వద్ద పనులను పరిశీలిస్తున్న పుష్పనగేష్ యాదవ్

జిన్నారం: జిన్నారంలో నిర్మించిన మార్కెట్ గోదాంను రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు ఈ నెల 5న ప్రారంభిస్తారని పటాన్‌చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పనగేష్ యాదవ్ తెలిపారు. మంగళవారం జిన్నారంలో నిర్మించిన గోదాంను పుష్పనగేష్ పరిశీలించారు. జిన్నారంలో 1 కోటి 50 లక్షలతో నిర్మించిన గోదాంలో 2,500 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేయవచ్చని, నియోజకవర్గంలో మూడు చోట్ల గోదాంల నిర్మాణాలకు నిధులు మంజూరు కాగా వెలిమల, జిన్నారంలో పూర్తి అయినట్లు తెలిపారు. మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ప్రారంభం జరిగాక రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. 5న ప్రారంభం కోసం ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి, ఉప సర్పంచ్ సంజీవ, నాయకులు బోజిరెడ్డి, జనార్దన్‌గౌడ్, వార్డు సభ్యులు రామవేందర్‌రెడ్డి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

'మురుగు నీటిని వదిలితే కఠిన చర్యలు'

రామచంద్రాపురం: మురుగు నీటిని ఇతర భూముల్లోకి వదిలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఉస్మాన్‌నగర్ ఇన్‌చార్జి కార్యదర్శి మట్టయ్య హెచ్చరించారు. ముప్పా అనే నిర్మాణ సంస్థ కూలీల మురుగు దొడ్ల నుంచి మురుగు నీరు వ్యవసాయ భూముల్లో ప్రవహిస్తుందన్న తెల్లాపూర్ పీఏసీఎస్ చైర్మన్ మల్లెపల్లి బుచ్చిరెడ్డి ఫిర్యాదుపై మంగళవారం ఇన్‌చార్జి కార్యదర్శి మట్టయ్య, బుచ్చిరెడ్డి, సర్పంచ్ కల్పన భర్త శ్రీనివాస్‌తో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మట్టయ్య మాట్లాడుతూ రెండు మూడురోజుల్లో మురుగునీరు పటిష్ఠంగా నిర్మించుకోవాలని సూచించారు. ఇతరుల భూముల్లోకి మురుగు నీరు ప్రవహించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంస్థకు చెందిన వ్యక్తులకు సూచించారు.

'మీ సేవ' కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్



మార్వెల్లిలో మీసేవ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న తహసీల్దార్ స్వామి

వట్‌పల్లి: మర్వెల్లి గ్రామంలో మంగళవారం తహసీల్దార్ జె.స్వామి మీసేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వినియోగదారుల నుంచి ప్రభుత్వం సూచించిన ధరల ప్రకారమే డబ్బులు తీసుకోవాలన్నారు. వాటిపై అదనంగా రుసుం తీసుకుంటే కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం మార్వెల్లిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని రైతుల దగ్గరకు వెళ్లి పాస్ పుస్తకాలను పరిశీలించారు. 1.బి, పాస్ పుస్తకాల్లో ఎలాంటి తప్పులున్నా వాటిని సరి చేసుకోవాలని, రైతులు వీఆర్వో దృష్టికి తీసుకురావలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ సహాయకులు అనిల్, వీఆర్వో ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

శివలింగాన్ని తొలగించిన భూ యజమాని

● స్థానికుల ఆగ్రహం

హత్నూర: సాదుల్లానగర్ గ్రామ శివారులో గల ఓ ఫాంహౌస్‌లో ఉన్న శివలింగాన్ని ఆ భూమి యజమాని గుట్టుచప్పుడు కాకుండా తొలగించాడు. పట్టా భూమిలో ఉన్నప్పటికీ వాస్తుదోషం అంటూ శివలింగాన్ని అక్కడి నుంచి తొలగించి కనిపించకుండా చేశాడు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు మంగళవారం ఫాంహౌస్ ప్రాంతానికి వెళ్లి విగ్రహాన్ని పరిశీలించారు. అక్కడ లేకపోవడంతో అక్కడి సిబ్బందిని ఆరా తీశారు. వాస్తుదోషం ఉండడంతో శివలింగాన్ని తొలగించినట్లు వారు చెప్పాడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ గ్రామ శివారుల్లోని శివలింగాన్ని తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. అంతే కాకుండా అధికారులకు సమాచారం ఇవ్వగా, వీఆర్వో సిద్ధిరాంరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పలు వివరాలు సేకరించారు. ఈ విషయమై పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేస్తామని స్థానికులు తెలిపారు.

'సీఎం రిలీఫ్ ఫండ్' అందజేసిన ఎమ్మెల్యే

పటాన్‌చెరు: జిన్నారం మండల పరిధిలో పలు రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందుతున్న ముగ్గురికి రూ.75వేల చొప్పున ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ వైద్యం అందుబాటులో ఉందన్నారు.

మంజీరా పైప్‌లైన్ లీకేజీ

- సమీక్షించిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు పట్టణంలో మంగళవారం ఉదయం మంజీరా పైప్‌లైన్‌కు భారీ లీకేజీ ఏర్పడింది. పెద్ద ఎత్తున తాగునీరు వృధాగా పోయింది. రోడ్డువెంట పెద్ద ఎత్తున వరద పారడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. అంబేద్కర్ విగ్రహం చుట్టూ పెద్ద ఎత్తున మంజీరా నీరు నిల్వ చేరింది. పరిస్థితి తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. జీహెచ్ఎంసీ, మెట్రోవాటర్ వర్క్స్ అధికారులను పిలిపించారు. మెట్రో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి, ఏఈ రంగంలోకి దిగి యుద్ధప్రాతిపదికన లీకేజీని అరికట్టారు. యథావిధిగా తాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చూస్తామని అధికారులు ప్రకటించారు.

ఆధునిక హంగులతో మార్కెట్ కమిటీ నిర్మాణం

● మార్కెటింగ్ శాఖ ఎస్ఈ నాగేశ్వర్‌రెడ్డి

పటాన్‌చెరు: అన్ని ఆధునిక హంగులతో పటాన్‌చెరు మోడల్ మార్కెట్ నిర్మాణం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మార్కెటింగ్ శాఖ ఎస్ఈ నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, డైరెక్టర్లతో కలిసి నూతనంగా నిర్మిస్తున్న పాలకమండలి కార్యాలయం పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్‌ల్లో ఇప్పటికే ఉన్న ఆధునిక మార్కెట్ల ప్రణాళికలను పరిశీలించామన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అన్ని ఆధునిక హంగులతో సమీకృత మార్కెట్ యార్డ్ సముదాయాన్ని నిర్మించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. గిడ్డంగుల నిల్వ సామర్థ్యం, పార్కింగ్, ఇతర మౌలిక వసతులపై ఇప్పటికే ఓ అంచనాకు వచ్చామన్నారు. ఆయనతో పాటు డీఈ శ్రీనివాస్‌రావు, ఏఈ మాధవరెడ్డి, ఆర్కిటెక్చర్ శ్రీనివాస్‌రావు, వైస్ చైర్మన్ బసవేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



మార్కెటింగ్ కార్యాలయ నిర్మాణం నమూనాను పరిశీలిస్తున్న అధికారులు

వట్‌పల్లిలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

వట్‌పల్లి: కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తూ నిర్ణయం తీసుకోవడంతో మంగళవారం వట్‌పల్లి చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి కాంట్రాక్టు ఉద్యోగులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయంతో తమ కుటుంబాల్లో కొత్త వెలుగులు నిండాయన్నారు. . తమ జీవితాల్లో వెలుగు నింపిన సీఎం కేసీఆర్‌కు కాంట్రాక్టు ఉద్యోగులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు నారాయణగౌడ్, విఠల్, అంజయ్య, విజయ్, అరుణ్, సురేందర్‌గౌడ్, విజయభాస్కర్ పాల్గొన్నారు.



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

'మొక్కలు నాటడం సామాజిక బాధ్యత'

జిన్నారం: మొక్కలు నాటి వాటి సంరక్షణ చేపట్టడం సామాజిక బాధ్యత అని జిన్నారం ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం జిన్నారంలో పాఠశాల విద్యార్థులతో కలిసి హరితహారంలో భాగంగా స్థానిక ఎంపీపీ కార్యాలయ సమీపంలో ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ యాదగిరి, ఉప సర్పంచ్ సంజీవ, హెచ్ఎం జ్ఞానమాల, విద్యార్థులు, నాయకులు రాఘవేందర్‌రెడ్డి, బోజిరెడ్డి, వెంకటేశం మొక్కలు నాటారు.

ఆగస్టు 10న వేంకటేశ్వర కల్యాణం

జోగిపేట: లోకకల్యాణార్థం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 10న జోగిపేట పట్టణంలో కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి వారి కల్యాణం జరుపుతున్నామని టీటీడీ ధార్మిక పరిషత్ సభ్యుడు జూకంటి లక్ష్మణ్ గుప్త, మాజీ ఏఎంసీ చైర్మన్ గంగా జోగినాథ్ గుప్త, మాజీ ఎంపీపీ రామాగౌడ్, వర్తక సంఘం అధ్యక్షుడు మల్లికార్జున్ గుప్త అన్నారు.

ప్రారంభమైన లక్ష్మీనర్సింహ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

హత్నూర: బడంపేట గ్రామంలో లక్ష్మీనర్సింహ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అవాహిత దేవతల పూజలు,లక్ష్మీనర్సింహస్వామి విగ్రహ శోధన, యాగశాల ప్రవేశం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల 2న అవాహిత దేవతల హోమములు, మూలయంత్ర హవనములు, స్వామివారి యంత్ర విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది.

'వర్గీకరణ జరిగే వరకు పోరాటం ఆగదు'

పటాన్‌చెరు రూరల్: ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ముక్కగళ్ల ఆంజనేయులు తెలిపారు. ఆయన మంగళవారం రుద్రారంలో విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకై తాము చేస్తున్న నిరాహార దీక్షలు ఏడో రోజుకు చేరినా ప్రభుత్వంలో చలనం లేదని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధం చేయాలని డిమాండ్ చేశారు.

'చైతన్య'లో టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు

పటాన్‌చెరు: అమీన్‌పూర్ మండలం చైతన్య జూనియర్ కళాశాలలో మంగళవారం టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర నాయకుడు గూడెం విక్రం రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ తొంట కృష్ణకాంత్, నవీన్, క్రాంతి, జనార్దన్, సంపత్, రుష్యంత్ తదితరులు పాల్గొన్నారు.

❖ ఆంధ్రజ్యోతికి ఫోన్ చేయండి

◆ ప్రకటనలు ఇచ్చేందుకు.. 9951609964

◆ దినపత్రిక చందాదారుడిగా చేరేందుకు.. 9885343119

◆ మీ ప్రాంత సమస్యలను మాకు చెప్పేందుకు.. 9985411354

ఆంధ్రజ్యోతి సంగారెడ్డి

'హరిత సదాశివపేట'ను సాధించుకుందాం

● కుల సంఘాలకు ఎమ్మెల్యే ప్రభాకర్ పిలుపు

సదాశివపేట: పచ్చని మొక్కలను పెంచి హరిత సదాశివపేటను సాధించుకుందామని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్ని కుల సంఘాలకు పిలుపునిచ్చారు. మూడో విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం సదాశివపేట పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న మొక్కలను నాటారు. పట్టణం శివారులోని ఆర్యవైశ్య వైకుంఠ శ్మశానవాటికలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతాప్రభాకర్ పాల్గొని వివిధ రకాల మొక్కలను నాటి వాటికి నీరు పోశారు. అంతకు ముందు స్థానిక కన్యకపరమేశ్వరీ మందిరం నుంచి వందలాది మంది ఆర్యవైశ్యులు, మహిళలు భాజాభజంత్రీల, వాయిద్యాల నడుమ పట్టణ పురవీధుల గుండా భారీ ర్యాలీని నిర్వహించి హరితహారం కార్యక్రమంలో పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతాప్రభాకర్ దారి పొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ మొక్కలను నాటి సంరక్షించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని అని కుల సంఘాల వారు తమ తమ శ్మశాన వాటికల్లో (స్మృతి వనాల్లో)స్వర్గస్తులైన వారి పేరిట మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. అందుకోసం సంబంధిత శాఖల అధికారులతో పాటు తన వంతుగా పూర్తి సహాయ సహకారాలను అందజేస్తానన్నారు. బతుకునిచ్చే పచ్చని చెట్లను బతకనిద్దాం.. కొట్టాది మందిని బతికిద్దాం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు కోడూరి అంజయ్యగుప్త, అధ్యక్షుడు మాశెట్టి ప్రకాశం, కార్యదర్శి పురం సుధాకర్, ఆలయ సంఘం అధ్యక్షుడు అనుముల సాయిరాజ్, కోశాధికారి భిక్షపతి, వాసవీ క్లబ్ అధ్యక్షుడు కంది కృష్ణ, కోశాధికారి శ్రీనివాస్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు బి.నగేశ్, సి.నరేశ్, తడకమల్ల వీరేశం, మొట్లకుంట అశోక్, నిజాంపురం దత్తాత్రి, కంది మల్లేశం, మిర్యాల వెంకటేశం పాల్గొన్నారు.



మొక్కను నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్



మొక్కను నాటుతున్న చైర్‌పర్సన్ విజయలక్ష్మి

నాటిన ప్రతి మొక్కను సంరక్షిద్దాం

- మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

సంగారెడ్డి టౌన్: నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మీరవి పిలుపునిచ్చారు. పట్టణం 23వ వార్డులోని శివాలయం ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ పట్టణంలో లక్ష మొక్కలు నాటేందుకు కృషి చేస్తున్నామన్నారు. మొక్కలకు నీరు పోసేందుకు మున్సిపల్ సిబ్బందికి బాధ్యతలు అప్పగించామన్నారు. పట్టణంలోని పార్కులు, దేవాలయాలు, విద్యాసంస్థలు, శ్మశాన వాటికలు, ఖాళీ ప్రదేశాల్లో 65వేల మొక్కలను నాటుతున్నామన్నారు. మరో 35వేల పూలు, పండ్ల మొక్కలను ఇంటింటికీ ఐదు మొక్కల చొప్పున పంపిణీ చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మురళీధర్, శరభలింగం, డీఈ.హనుమంతనాయక్, ఏఈ రాజామహేశ్, మెప్మా అధికారి కవిత, జవాన్ విఠల్, శ్రీనివాస్ ఉన్నారు.

కోర్టు కేసులే కాకుండా క్రీడల్లోనూ పాల్గొనాలి

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి కల్యాణ్‌చక్రవర్తి



క్యారమ్స్ ఆడి క్రీడను ప్రారంభిస్తున్న సాయికల్యాణ్ చక్రవర్తి

సంగారెడ్డి అర్బన్: స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15ను పురస్కరించుకుని న్యాయవాదులకు నిర్వహించిన క్రీడలను మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి కల్యాణ్‌చక్రవర్తి క్యారమ్స్ ఆడి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు కోర్టు కేసులే కాకుండా క్రీడల్లో కూడ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు శాంతరాజు, లక్ష్మీకామేశ్వరి, రజని, మహేశ్‌నాథ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరన్నపాటిల్, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రాజు వర్మ, క్రీడల కార్యదర్శి దయాకర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి అనిల్ పాటిల్, ఉపాధ్యక్షుడు నాగరాజు, న్యాయవాదులు నాగభాస్కర్, బస్వరాజ్, అంజయ్య, రాంరెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

7న ఆర్ఎస్ఎస్ 'రక్షాబంధన్'

సంగారెడ్డి అర్బన్: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఈ నెల 7న రక్షాబంధన్ మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగర కార్యవాహక పుర్ర చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డిలోని నటరాజ్ థియేటర్‌లో ఉదయం 8:30 గంటలకు రక్షా బంధన్ ఉత్సవ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రాంత సహ గోసేవా ప్రముఖ్ జగన్మోహనాచార్యులు హాజరవుతారని తెలిపారు. హిందు బంధువులు, స్వయం సేవకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

'అరెస్టులతో హక్కులను కాలరాస్తారా'

సంగారెడ్డి రూరల్: సమస్యలను పరిష్కరించాలని కోరితే అరెస్టులు చేసి తమ హక్కులను కాలరాస్తారా అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజయ్య ధ్వజమెత్తారు. సీఐటీయూ, వీవోఏ నాయకులను అరెస్టు చేసినందుకు నిరసనగా మంగళవారం సంగారెడ్డిలోని కొత్త బస్టాండ్ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీవోఏలకు వేతనాలు పెంచుతున్నామని నాలుగు నెలల క్రితం ప్రకటించిని సీఎం కేసీఆర్ పెంచిన వేతనాలు ఇంత వరకు అందించలేదని విమర్శించారు. వీవోఏలకు కనీస వేతనాలు రూ.18వేలు ఇవ్వాలని, ఎక్స్‌గ్రేషియా రూ.10లక్షలు కల్పించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జి.సాయిలు, యాదవరెడ్డి, సంఘం అధ్యక్షుడు నగేశ్, వెంకటేశ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం

కొండాపూర్: అక్రమ అరెస్టులను నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల నాయకుడు రాజయ్య మాట్లాడుతూ ఐకేపీ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని నిరసన తెలుపుతుంటే అక్రమంగా అరెస్టులు చేయడం సరైంది కాదన్నారు. సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కె.రాజయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి సంజీవులు, ప్రవీణ్‌కుమార్, ఆంజనేయులు, నర్సింలు, సాయన్న, వెంకటయ్య, ప్రభు, నాయకులు పాల్గొన్నారు.

'మాకు న్యాయం చేయండి సారూ..'

కంది: మండలంలో విద్యుత్ హైటెన్షన్ స్తంభాల కారణంగా భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జుల్కల్ బాధిత రైతులు గ్రామ రెవెన్యూ అధికారికి వినతిపత్రాన్ని ఇచ్చారు. విద్యుత్ 765, 400కే.వి హైటెన్షన్‌వైర్లు, స్తంభాల కారణంగా తాము వ్యవసాయం చేయలేకపోతున్నామని, తద్వారా నష్టపోతున్నామన్నారు. పరిహారం అందించే విషయంలో తాత్సారం చేస్తున్న సదరు సంస్థపై అధికారులు ఒత్తిడి తీసుకొచ్చి త్వరితగతిన నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సర్పంచ్ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అందోల్ క్రిష్ణ, జుల్కల్ బాధిత రైతులున్నారు.



వీఆర్వోకు వినతిపత్రం ఇస్తున్న బాధిత రైతులు

'విద్యారంగ' పరిష్కారంలో సర్కార్ విఫలం

● ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసిన ఏబీవీపీ



ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

సంగారెడ్డి అర్బన్: విద్యారంగ సమస్యల పరిష్కారంలో కేసీఆర్ సర్కార్ విఫలమైందని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అనందీశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ విమర్శించారు. సంగారెడ్డిలోని కొత్తబస్టాండ్ ఎదుట రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత పడుతున్న డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేని యెడల ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్‌రెడ్డి, శ్రీకాంత్, డానీ, విద్యార్థులు పాల్గొన్నారు.

హరికిషన్ సూర్జిత్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం

● సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం

సంగారెడ్డి రూరల్: సీపీఎం జాతీయ మాజీ కార్యదర్శి హరికిషన్ సూర్జిత్ సింగ్ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బీరం మల్లేశం అన్నారు. సంగారెడ్డిలో సుందరయ్య భవన్‌లో ఆయన తొమ్మిదో వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం ఒక గొప్ప మేధావిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో సంకీర్ణ ప్రభుత్వాలను తీసుకొచ్చింది సూర్జిత్ అని, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ విధానాల కోసం నిరంతరం పోరాడాలన్నారు.

వంట గ్యాస్‌పై సబ్సిడీ కొనసాగించాలి

కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ అందించే సబ్సిడీని కొనసాగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని కొత్త బస్టాండ్ ఆవరణలో మంగళవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కే.రాజయ్య, జయరాజ్, మాణిక్యం, యాదవరెడ్డి, కృష్ణ, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన దినోత్సవాన్ని నిర్వహించాలి

● విద్యార్థి సంఘం నాయకుల డిమాండ్

సంగారెడ్డి అర్బన్: అంతర్జాతీయ గిరిజన దినోత్సవం ఆగస్టు 9న అధికారికంగా నిర్వహించాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూల్‌సింగ్‌నాయక్ డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని స్థానిక తారా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా గిరిజన ప్రతినిధులు తమ హక్కుల కోసం నినదించే రోజుగా ఐక్యరాజ్య సమితి ప్రకటించిందన్నారు. దేశ వ్యాప్తంగా దాదాపు 10కోట్ల మంది గిరిజనులు ఒకే భాష ఒకే సంస్కృతి, ఒకే వేషధారణలతో జీవిస్తున్నామన్నారు. తెలంగాణలో అంతర్జాతీయ గిరిజన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని, అలాగే ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు ప్రకాశ్‌రాథోడ్, నియోజకవర్గ అధ్యక్షుడు కుమార్‌నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యుడు జగన్‌నాయక్, తారా క్యాంపస్ అధ్యక్షుడు సురేశ్, జిల్లా నాయకులు శ్రీకాంత్‌నాయక్, జైపాల్, సురేశ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పూల్‌సింగ్‌నాయక్ తదితరులు

'కేసీఆర్‌పై నమ్మకంతోనే దీక్షల విరమణ'

సంగారెడ్డి రూరల్: సీఎం కేసీఆర్‌పై నమ్మకంతోనే తాము చేపట్టిన నిరాహర దీక్షలు విరమించామని రేషన్ డీలర్ల అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు శశికాంత్ తెలిపారు. సంగారెడ్డిలోని ఈ సేవలో ప్రజావ్యవస్థలో సరుకుల నిమిత్తం రేషన్ డీలర్లు మంగళవారం డీడీలు కట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని ఐదు రోజులుగా డీలర్లు నిరాహర దీక్షలు చేపట్టారన్నారు.సమస్యలను నెల రోజుల్లో పరిష్కరిస్తామని మంత్రి ఈటెల రాజేందర్, పౌరసరఫరా శాఖ కమిషనర్ సీవీ ఆనంద్ ఇచ్చిన హామీ మేరకు దీక్షలను తాత్కాలికంగా విరమించామన్నారు.



ఈ సేవలో డీడీలు కడుతున్న రేషన్ డీలర్లు

ఆంధ్రజ్యోతి
8
నారాయణఖేడ్
సంగారెడ్డి • బుధవారం 2 ఆగస్టు 2017
నారాయణఖేడ్ । మనూరు । కంగ్టి । కల్హేర్ । సిర్గాపూర్ । నాగల్‌గిద్ద

నారాయణఖేడ్ సినిమాలు

షెట్కార్ సువర్ణ	ఫిదా
వెంకటేశ్వర	గౌతంనంద
పెద్దశంకరంపేట	
లక్ష్మి	బాహుబలి-2

ఎస్టీలకు 35 యూనిట్లు మంజూరు

కల్హేర్: గిరిజన నిరుద్యోగ యువతి, యువకులకు స్వయం ఉపాధి పథకాలు మంజూరు అయ్యాయని కల్హేర్ మండల పరిషత్ అధ్యక్షురాలు జమునాబాయి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్హేర్ ఎస్‌బిఐ పరిధిలోని గ్రామాల వారికి 12 యూనిట్లు నిజాంపేట ఎస్‌బిఐ పరిధిలో 11 యూనిట్లు సిర్గాపూర్ ఎస్‌బిఐ (ఎస్‌బిహెచ్) లో 12 యూనిట్లు మంజూరు అయ్యాయని వివరాలకు మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని ఎంపీపీ అధ్యక్షురాలు జమునాబాయి తెలిపారు.

ఆయకట్టు పంట కాల్వలకు మరమ్మతులు

సిర్గాపూర్: మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టు నుంచి ఖరీఫ్ సాగుకు ఈ నెల 3న నీరు విడుదల చేయనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రాజెక్టు యొక్క కుడి, ఎడమ కాలువలకు మరమ్మతులు చేస్తున్నారు. కాలువలో పూడికతీత, మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. ఎగువ ప్రాంతంలో ఇటీవల కురిసిన వర్షాలకు నల్లవాగు ప్రాజెక్టు నిండుగా నిండింది. దీంతో రైతుల వరి సాగుకు సన్నద్ధం అయ్యారు.

'ఖేడ్'లో ముమ్మరంగా టీఆర్ఎస్వీ సభ్యత్వం



సాహితీ కళాశాలలో టీఆర్ఎస్వీ సభ్యత్వనమోదు చేస్తున్న దృశ్యం

నారాయణఖేడ్: నారాయణఖేడ్‌లో మంగళవారం టీఆర్ఎస్వీ సభ్యత్వనమోదు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగింది. ఈ సందర్భంగా టీఆర్ఎస్వీ జిల్లా నాయకులు పర్వతాలు యాదవ్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. పేదలకు సైతం కార్పొరేట్ విద్యను అందించడం కోసం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయిస్తుందన్నారు. అందువల్ల టీఆర్ఎస్వీలో విద్యార్థులు చేరి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాలతో పాటు సాహితీ కళాశాలల్లో సభ్యత్వం నమోదు చేయించారు. కార్యక్రమంలో పవన్‌పాటిల్, అంజయ్యగౌడ్, క్రిష్ణ ప్రసాద్, లక్ష్మణ్ ఉన్నారు.

'ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోండి'

నారాయణఖేడ్: స్వయం ఉపాధి పథకాలను ఏర్పాటు చేసుకోవడం కోసం విద్యావంతులైన యువతి, యువకులు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని స్థానిక ఎంపీడీవో బాలయ్య మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఈనెల 15లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అర్హులైన వారు కుల, ఆదాయం, నివాస ధ్రువపత్రాలతో పాటు ఆధార్ కార్డు, విద్యార్హతల ధ్రువపత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి దరఖాస్తులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా కొనసాగించాలి: సీడీపీవో

మనూరు: అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా కొనసాగించాలని సీడీపీవో బ్రహ్మాజీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శెల్గిరలో అంగన్‌వాడీ కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు విధిగా విధులు నిర్వహించి పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలన్నారు. విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆమె వెంట ఐసీడీఎస్ సూపర్ వైజర్ సుజాత, కార్యకర్తలు వీణాకుమార్, ఉన్నారు.

నాయీ బ్రాహ్మణ నూతన కార్యవర్గం ఎన్నిక

నాగల్‌గిద్ద: నాగల్‌గిద్ద మండల నూతన నాయీబ్రాహ్మణ కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ధన్‌రాజ్, ఉపాధ్యక్షుడిగా నర్సింలు, రమేశ్, కార్యదర్శిగా బలాజీ, కోశాధికారిగా రాజు, కార్యవర్గ సభ్యులుగా సంగమేశ్వర్, గురునాథ్, దశరత్, సంతోశ్, బస్వరాజ్, నర్సింలు, గుండప్పలను ఎన్నుకున్నారు.

పొలాల గట్లపై మొక్కలు నాటాలి

• ఏడీఏ శ్రీనివాస్ ప్రసాద్



వ్యవసాయ కార్యాలయం ఆవరణలో మొక్కను నాటుతున్న ఏడీఏ శ్రీనివాస్ ప్రసాద్, సిబ్బంది

నారాయణఖేడ్: పొలాల గట్లపై మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు రైతులు తోడ్పాటునందించాలని స్థానిక వ్యవసాయ శాఖ ఏడీఏ శ్రీనివాస్ ప్రసాద్ కోరారు. మంగళవారం నారాయణఖేడ్‌లోని వ్యవసాయ కార్యాలయం ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. రైతులు పొలాల గట్లపై టేకు, వేప, మామిడి, యూకోలిప్టస్, సబబుల్, లాంటి మొక్కలను నాటుకోవాలన్నారు. వీటి ద్వారా వచ్చే కలప వంటచెరుకుగా ఉపయోగ పడుతుందన్నారు. రాలిన ఆకులు నేలకు ఎరువుగా ఉపయోగపడడమే కాకుండా వర్షాలు సకాలంలో కురియడానికి కూడా ఉపయోగపడతాయన్నారు. మలబార్ నీమ్, యూకోలిప్టస్ లాంటి మొక్కలను అధికంగా దగ్గరదగ్గరగా గట్ల వెంట నాటాలన్నారు. దీనితో రైతులకు మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు. పొలాల గట్లవెంట మొక్కలు నాటాలనుకునే రైతులు సర్వే నెంబరుతో పాటు పట్టాదారుల వివరాలు విస్తీర్ణంతో పాటు పూర్తి వివరాలతో సంబంధిత ఏవోలు, ఏఈవోలను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవోలు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, రాంప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా మంగళ గౌరీ వ్రతం



సామూహిక మంగళ గౌరీ వ్రతం, కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

కల్హేర్: శ్రావణ మాసం సందర్భంగా మండల కేంద్రమైన కల్హేర్‌లోని శివాలయంలో మంగళవారం శ్రావణ మంగళగౌరి వ్రతం, కుంకుమార్చనను మహిళలు సామూహికంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణుడు అశోక్ పంతులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వరలక్ష్మీ మంత్రాలు పఠించారు.

'మోతాదుకు మించి క్రిమి సంహారక మందు వినియోగించరాదు'

• ఏడీఏ శ్రీనివాస్ ప్రసాద్

నారాయణఖేడ్: పత్తి సాగుచేస్తున్న రైతులు మోతాదుకు మించి క్రిమి సంహారక మందులను వినియోగించరాదని స్థానిక వ్యవసాయ శాఖ ఏడీఏ శ్రీనివాస్ ప్రసాద్ పత్తి సాగుచేస్తున్న రైతులకు సూచించారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఖేడ్ డివిజన్ పరిధిలోని మనూరు, నాగల్‌గిద్ద, కంగ్టి, సిర్గాపూర్ మండలాల్లో పత్తిని అధిక విస్తీర్ణంలో సాగు చేశారన్నారు. పత్తి విత్తనాలు విత్తి 25 నుంచి 30 రోజులు అయిందని ప్రస్తుతం పత్తి మొక్కలు నాలుగు నుంచి ఐదు ఆకుల దశలో ఉన్నాయన్నారు. ఈ దశలో అధికంగా రసం పీల్చే పురుగులు పంటను ఆశించి నష్టాన్ని చేకూరుస్తాయన్నారు. చీడపీడలను నివారించడానికి రైతులు మొదటి దశలో వేప కశాయం, వేప నూనేను ఎకరాకు లీటరు చొప్పున 2 వందల లీటరు నీటిలో కలిపి మొక్క బాగా తడిచే విధంగా స్ప్రే చేయాలన్నారు. మరో సారి ఏడు నుంచి పది రోజుల తర్వాత మోనోక్రోటో ఫాస్, డైమితోమెత్ అనే మందును ఏదో ఒక దానిని లీటరు నీటికి ఒక 1.6 మి.లీటరు చొప్పున కలిపి ఎకరాకు 250 మి.లీటరు 200 మి.లీటర్ల నీటిలో కలిపి పిచకారి చేసుకోవడం ద్వారా కూడా చిడపిడలను నివారించవచ్చన్నారు. పత్తి రైతులు సాధారణంగా పంట చిన్న దశలో ఉన్నప్పుడే రసం పీల్చే పురుగుల నివారణకు ఎక్కువ మోతాదులో మందులను వాడుతారన్నారు. ఇది సరికాదన్నారు.

ప్రతి సారి ఒకే రకమైన మందును వాడుతుంటారని ఈ విధానం ద్వారా కూడా పురుగు శరీరంలో మందును తట్టుకునే శక్తి పెరిగి పలు మార్లు ఒకే మందును పిచికారి చేయడం ద్వారా దానిని అరికట్టలేక పోతారన్నారు. అందువల్ల రైతులు ప్రతి సారి పురుగు మందులను వాడుతున్న సమయంలో మార్చాలన్నారు.

రైతులు ఎక్కువ సార్లు ఇమిడో క్లోరో ప్రీజ్ అనే మందును వాడుతున్నట్లు తెలిసిందన్నారు. ఎక్కువ సార్లు ఈ మందు వాడడం ద్వారా తెల్లదోమ ఉధృతి ఎక్కువై పంటకు నష్టం వస్తుందన్నారు. పత్తిలో కాయ తొలుచు పురుగు పింకు బాల్‌వార్మ్ పంట కాలం 35 నుంచి 40 రోజుల మధ్యన వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అందువల్ల రైతులు ఈ దశలో లాండ, సైలో త్రీన్, 5ఈసీ మందును, 2మి.లీటర్లు మరియు 1.5 గ్రాముల ఏసీసెట్ అనే మందును ఒక లీటరు నీటిలో కలిపి ఎకరాకు 200లీటర్ల మందు ద్రావణాన్ని పిచకారి చేసుకోవాలని సూచించారు.

ఎస్ఐ వైఖరికి నిరసనగా ఆందోళన

• చర్యలు తీసుకోవాలని డిమాండ్
• పంచాయతీ ఎదుట బైఠాయింపు



గ్రామ పంచాయతీ వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం

కంగ్టి: బాధితుల పక్షాన నిలబడి న్యాయం చేయాల్సిన కంగ్టి ఎస్ఐ నానునాయక్ డబ్బులకు కక్కుర్తి పడి తప్పుడు కేసులు బనాయిస్తున్నాడని ఆరోపిస్తూ మంగళవారం కంగ్టి సర్పంచ్ విఠల్ జాదవ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వద్ద ఆందోళన చేపట్టారు. పంచాయతీ పరిధిలోని ముకుంద్‌తండాలో వీధి బల్బులు అమర్చుతున్న సమయంలో తన కొడుకు సంజీవ్‌పై తన సోదరుడు శంకర్ దాడి చేసి గాయపర్చగా తాము ఫిర్యాదు చేస్తే నిందితుల వద్ద డబ్బులు తీసుకొని తనపైనే కేసు నమోదు చేశాడన్నారు.

డబ్బులకు కక్కుర్తి పడుతున్న ఎస్ఐ నానునాయక్ సర్పంచ్‌నైనా తనపై అక్రమంగా నాలుగు కేసులు నమోదు చేశాడన్నారు. ఎస్పీ, డీఎస్పీలకు ఫిర్యాదు చేస్తే మళ్లీ 107సెక్షన్ కింద కేసు నమోదు చేస్తానని బెదిరిస్తున్నాడన్నారు. డబ్బులిస్తే చాలు ఎలాంటి కేసు లైనా తారుమారు చేసి బాధితులకు అన్యాయం చేస్తున్నాడన్నారు. ఎస్ఐ వైఖరితో సామాన్యులు పోలీసు స్టేషన్‌కు వెళ్లేందుకు జంకుతున్నారన్నారు. తప్పుడు కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఐకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గ్రామ పంచాయియతీ ఎదుట బైఠాయించారు. అనంతరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విఠల్‌జాదవ్, విద్యప్ప షెట్కార్, నాగభూషణం, క్రిష్ణ, అంజాగౌడ్, గోవింద్‌నాయక్, అశోక్‌స్వామి, శివాజీ, సంజీవ్, సచిన్, సిద్రాం, బ్రహ్మం, నగేశ్ పాల్గొన్నారు.

'ఆర్ అండ్ బీ స్థలంలోని డబ్బాలను వెంటనే తొలగించాలి'

నారాయణఖేడ్: రోడ్లు భవనాల శాఖ రహదారి మరమ్మతులకు నిధులు మంజూరైనందున రోడ్డు పక్కన ఉన్న డబ్బాలను వెంటనే తొలగించాలని ఆర్‌అండ్‌బీ డిప్యూటీ ఈఈ శంకర్ కోరారు. మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో డబ్బాల వారితో మాట్లాడుతూ రాజీవ్ చౌక్ నుంచి వైద్యశాల వెనుక వైపు గేటు వరకు ఆర్‌అండ్‌బీ రోడ్డు ఉందన్నారు. ఈ రోడ్డు మరమ్మత్తుకు ప్రభుత్వం రూ.35 లక్షలు మంజూరు చేసిందన్నారు. అందువల్ల తమ శాఖ రోడ్డుకు ఇరువైపులా ఉన్న 34 డబ్బాలను తొలగించాలని ఇప్పటికే నోటీసులు కూడా ఇచ్చామన్నారు. అయినప్పటికీ డబ్బాలు తొలగించలేదని వెంటనే తొలగించకుంటే తామే తొలగింప చేస్తామని తెలిపారు. దీంతో డబ్బాల వారు వాటిని తొలగించడానికి మరి కొంత సమయం అడగడంతో నిర్ణీత సమయంలో తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ నరేందర్ ఏఈ రాము, మండల కోఆప్షన్ సభ్యులు ఉన్నారు.

సబ్సిడీతో జింక్ సల్ఫేట్ బస్తాలు

సిర్గాపూర్: మండలానికి సబ్సిడీపై రైతులకు అందుబాటులోకి 5 టన్నుల జింక్ సల్ఫేట్ వచ్చిందని మండల వ్యవసాయ అధికారి శశాంక్ అన్నారు. అవసరమైన రైతులు పట్టా పాస్‌బుక్ నకలు ఆధార్‌కార్డు నకలు వెంట తీసుకొని రావాలని ఆయన తెలిపారు.

కేజ్‌వీల్స్‌ను రోడ్లపై నడపబోం

నారాయణఖేడ్: రోడ్లపై కేజీవీల్స్ ట్రాక్టర్లు నడపరాదని ఎవరైనా నడిపితే చర్యలు తీసుకోవాలని పోలీసులు అందించిన సూచన మేరకు ర్యాకల్ సర్పంచ్ అంజయ్య మంగళవారం తమ గ్రామ పరిధిలో రోడ్లపై కేజీవీల్స్ ట్రాక్టర్లను నడపకుండా చూస్తామని ఎస్ఐకి హామీపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం లక్షలు, కోట్లు వెచ్చించి రోడ్లను నిర్మిస్తుంటే కేజీవీల్స్‌తో ట్రాక్టర్లు నడపడం ద్వారా రోడ్లు దెబ్బతింటున్నాయన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కేజీవీల్స్‌తో ట్రాక్టర్లు రోడ్లపై నడపకుండా చూడాలని సూచించారు.



రోడ్లపై కేజీవీల్స్ ట్రాక్టర్లను నడపనివ్వమని ఎస్ఐ నరేందర్‌కు హామీ పత్రం ఇస్తున్న సర్పంచ్ అంజయ్య

జహీరాబాద్ సినిమాలు

మోహన్	ఫిదా
సినిమ్యాక్స్	ముబారకన్
అనురాగ్	గౌతంనంద


కోహీర్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వీవోఏలు

పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలి

ఝరాసంగం: ఇందిరాక్రాంతి పథం ద్వారా ఆయా గ్రామాలో గత కొన్ని సంవత్సరాలుగా వీవోఏలుగా పని చేస్తున్న తమకు ప్రభుత్వం పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని వీవోఏల అధ్యక్షుడు మొహ్మద్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన ఝరాసంగంలో ఆయా గ్రామాల వీవోఏలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మొహ్మద్ మాట్లాడుతూ గ్రామాల్లోని మహిళా సంఘాల అభివృద్ధికి తాము ఎంతగానో కృషి చేస్తున్నామన్నారు. గతంలో ప్రభుత్వం నెలకు 5వేల రూపాయల వేతనాన్ని అందజేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వీవోఏలు షఫీయోద్దీన్, సిద్దప్ప, పుష్పలత పాల్గొన్నారు.

కోహీర్‌లో

కోహీర్: పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని సోమవారం సంగారెడ్డిలోని కలెక్టరేట్ ముట్టడికి తరలివెళ్తున్న ఐకేపీ వీవోఏలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రమైన కోహీర్‌లోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఐకేపీ వీవోఏలు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఐకేపీ వీవోఏలకు పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ధర్నా కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐకేపీ వీవోఏలు మంజుల, అనసూయ, బాయమ్మ, నర్సమ్మ, యాదయ్య, మొహ్మద్‌అలీ పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ కృష్ణమూర్తి వర్ధంతి

జహీరాబాద్: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు, రైతాంగ సాయుధ పోరాట యోధుడు కె.క్రిష్ణమూర్తి వర్ధంతిని మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కమిటీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రాంచందర్ క్రిష్ణమూర్తి పేదలు, రైతుల కోసం పోరాటం చేశారన్నారు. వెట్టిచాకిరీ, భూస్వామ్య విధానాన్ని వ్యతిరేకించి పేదలకు భూపంపిణీ చేయాలని పోరాడినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొడినర్సింలు, మండల అధ్యక్షుడు మొగులయ్య, నాయకులు హర్షిత్, ఏసయ్య, మొగులయ్య, బాబుమియా, ఎండీ షాహీం పాల్గొన్నారు.

పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారి

రాయికోడ్: మండల పరిధిలోని పీపడ్‌పల్లి గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి అభినాష్‌వర్మ పత్తి, పెసర, మినుము, సోయాబీన్ పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికి ఎర్రనల్లి సోకుతుందని, పెసరకు పచ్చపురుగు ఉధృతి ఉందని అందుకు గాను వ్యవసాయ అధికారుల సూచనల మేరకు క్రిమిసంహారక మందుల వాడకం చేపట్టాలన్నారు. పంటలపై క్రిమిసంహారక మందుల పిచికారి ఉదయం, సాయంత్రం వేళల్లోనే చేయాలన్నారు. మోతాదుకు మించి మందుల వాడకం చేపట్టరాదని ఆయన సూచించారు. అనుమతులు గల ఎరువుల దుకాణాల్లోనే క్రిమిసంహారక, ఎరువులను కొనుగోలు చేయాలన్నారు. విధిగా రైతులు బిల్లులను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో స్వాతి, రైతులు బసలింగప్ప, రాములు, అంజన్న ఉన్నారు.

సమగ్ర సర్వేకు సహకరించాలి: తహసీల్దార్

రాయికోడ్: గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సమగ్ర సర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దార్ రత్నం అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చేపడుతున్న సర్వేకు ప్రజలు పూర్తి సమాచారం అందించి తమ సిబ్బందికి సహకరించాలన్నారు. భూముల వివరాల్లో తప్పొప్పులు ఉంటే ఈ సర్వేలో సరి చేసుకోవచ్చన్నారు. పేరు, సర్వే నంబర్, విస్తీర్ణం తదితర సవరణలు ఈ సర్వేలో చేసుకోవచ్చన్నారు. రైతులు ఆధార్‌నంబర్, ఫోన్ నంబర్, కుటుంబ వివరాలను తెలియపర్చాలన్నారు. త్వరలో ఈ-పాస్‌బుక్ రానుందని ఆయన పేర్కొన్నారు. అలాగే మండల పరిధిలోని జంబ్గి(కె), అల్లాపూర్ గ్రామాల్లో సమగ్ర సర్వే నిర్వహించి ప్రొసిడింగ్‌లను రైతులకు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఉపతహసీల్దార్ నరేందర్, వీఆర్వోలు విష్ణువర్దన్, శంశీర్, గ్రామస్థులు నవీన్‌కుమార్, వెంకటరెడ్డి, లాలప్ప, వెంకట్‌రాములు, నర్సింలు పాల్గొన్నారు.

'మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి'


అల్లానా కర్మాగార ఆవరణలో మొక్కను నాటి నీరు పోస్తున్న తహసీల్దార్ గీత

జహీరాబాద్: సమాజంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని స్థానిక తహసీల్దార్ బి.గీత, డీఎస్పీ నల్లమలరవి అన్నారు. మంగళవారం జహీరాబాద్ మండలంలోని అల్గోల్ గ్రామ శివారులో గల అల్లానా కర్మాగారంలో మొక్కలు నాటారు. కర్మాగారంలో సుమారు 800 మొక్కలను మంగళవారం నాటడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలను నాటడంతోనే సరిపోదని వాటి పరిరక్షణ విషయంలో కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నాటిన మొక్కల చుట్టూ ట్రీగార్డ్స్, ముళ్ల కంచెలను వేసి వాటిని భద్రపర్చాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటినట్లయితే భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించినవారమవుతామన్నారు. చెట్లతో ప్రజలకు మరిన్నీ ప్రయోజనాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ సదానాగరాజు, రూరల్ ఎస్ఐ శ్రీకాంత్, అల్గోల్ సర్పంచ్ గౌతం రెడ్డి, కర్మాగారం అధికారులు అంజిరెడ్డి పాల్గొన్నారు.

టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో

టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో జహీరాబాద్ మండల పరిధిలోని రంజోల్ గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాకేశ్ మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ తమవంతుగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ నాయకులు ఓంకార్, నవీన్‌తేజ, పయాజ్, సాజిద్, అమేర్, హీరూరాథోడ్, పర్శరాం, సమీర్, సందీప్, పాండు, ఇమానియల్, కిరణ్, నవాజ్, అబ్దుల్, ఇమ్రాన్, మారుతియాదవ్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.


రంజోల్ గురుకుల పాఠశాల ఆవరణలో మొక్కను నాటుతున్న విద్యార్థులు, టీఆర్ఎస్వీ నాయకులు

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

జహీరాబాద్: 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ కింద జహీరాబాద్, మొగుడంపల్లి మండలాలకు గాను 67 యూనిట్లు మంజూరైనట్లు జహీరాబాద్ ఎంపీడీవో రాములు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ఈ నెల 15వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ చేసిన ధృవపత్రంతో పాటు కుల, ఆదాయ, ఆధార్‌కార్డును జత చేసి ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలన్నారు. గతంలో కార్పొరేషన్ కింద లబ్ధిపొందిన వారు అనర్హులన్నారు. ఆసక్తి గల వారు సకాలంలో ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకుని లబ్ధిపొందాలన్నారు.

ఝరాసంగంలో

ఝరాసంగం: ఝరాసంగం మండలానికి ఎస్సీ కార్పొరేషన్ కింద 43 యూనిట్లు మంజూరైనట్లు మండల అభివృద్ధి అధికారి సీహెచ్ ఎల్లయ్య తెలిపారు. ఈ నెల 15వ తేదీ వరకు మీ సేవలో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుని ఆ ఫారాలను తమ కార్యాలయంలో అందజేయాలన్నారు. 21యూనిట్లు లక్ష, 20యూనిట్లు 2లక్షలు, 2యూనిట్లు 2లక్షల నుంచి 7లక్షల వరకు మంజూరుకావడం జరిగిందన్నారు.

రాయికోడ్‌లో

రాయికోడ్: 2017-18సంవత్సరానికి గాను ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మండలానికి 43యూనిట్లు మంజూరైనట్లు ఎంపీడీవో స్టీవెన్‌నీల్, జూనియర్ అసిస్టెంట్ సుభాష్‌లు తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో వారు మాట్లాడుతూ మండలానికి ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ కింద 63లక్షలకు గాను 43యూనిట్లు మంజూరయ్యాయన్నారు.

రాయికోడ్ గ్రామీణ బ్యాంక్ పరిధిలో 15యూనిట్లకు గాను 20లక్షల రూపాయలు, సింగితం గ్రామీణ బ్యాంక్ పరిధిలో 14యూనిట్లకు గాను 19లక్షల రూపాయలు, న్యాల్‌కల్ ఎస్‌బీఐ బ్యాంక్ పరిధిలో 14యూనిట్లకు గాను 24లక్షల రూపాయలు నిధులు మంజూరైనట్లు వారు పేర్కొన్నారు.

21-50సంవత్సరాల మధ్య వయస్సు గల వారు అర్హులన్నారు. అర్హులైన వారు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకున్న తరువాత కుల, ఆదాయ, ఆధార్‌కార్డు పత్రాలతో పాటు ఆన్‌లైన్ చేసిన పత్రాన్ని జత చేసి సంబంధిత అధికారికి ఈ నెల 17వ తేదీలోపు అందజేయాలన్నారు.

'వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి'

ఝరాసంగం: మండల కేంద్రమైన ఝరాసంగంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులను నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యాధికారి, సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా సంఘం అధ్యక్షుడు మల్లికార్జున్‌పాటిల్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఆయా గ్రామాల ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యాధికారి, సిబ్బంది సక్రమంగా విధులకు రాకపోవడంతో పాటు రోగులకు సరైన వైద్య సేవలు అందించడం లేదనే విషయాన్ని తమ దృష్టికి తీసుకురావడంతో ఆస్పత్రికి వెళ్లడం జరిగిందన్నారు. ఆస్పత్రికి వెళ్లిన ప్రజలు, రోగులతో అక్కడి సిబ్బంది దురుసుగా మాట్లాడుతున్నారన్నారు. సమయానికి ఎందుకు రావడం లేదని ప్రశ్నిస్తే తమకు ఇతర పనులు ఉండయా అని ఎదురు ప్రశ్నిస్తున్నారన్నారు. ఆస్పత్రిలోని సూపర్‌వైజర్ గోపిచంద్ కూడా రోగులకు సరైన సమాధానం ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతున్నారని ఆయన వాపోయారు. ఈ విషయంపై మండల అభివృద్ధి అధికారి సీహెచ్ ఎల్లయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన వెంట సంజీవ్‌సింగ్, అజ్జు, రాజు, సంగమేశ్వర్ పాల్గొన్నారు.


వైద్యాధికారితో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా సంఘం అధ్యక్షుడు మల్లికార్జున్‌పాటిల్, ప్రజలు

కొనసాగుతున్న బసవతత్వ ప్రవచనాలు

జహీరాబాద్: వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అనుభవ మంటపంలో బసవతత్వ ప్రవచనాలు కొనసాగుతున్నాయి. ఈ ప్రవచనాలను కర్ణాటకలోని హుబ్బళ్లికి చెందిన పూజ్యశ్రీ నందతాయిమాతాజీ ప్రజలకు వినిపిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక వీరశైవలింగాయత్ సమాజ్ ప్రధాన కార్యదర్శి ఆర్.సుభాష్ మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా ప్రతి సంవత్సరం వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగా ఈ శ్రావణమాసంలో బసవతత్వ ప్రవచనాలను శరణులకు ప్రబోధించడం జరుగుతుందన్నారు.

ఘనంగా గిరిజనుల బోనాలు

కోహీర్: మండల పరిధిలోని పైడిగుమ్మల్ గ్రామ పంచాయతీ పరిధిలో గల లాల్‌సింగ్‌తండా గిరిజనవాసులు మంగళవారం వారి ఆరాధ్య దైవమైన వీరన్నస్వామికి ఘనంగా బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. తండా సమీపంలో గల వీరన్న స్వామి ఆలయంలో గిరిజన మహిళలు పెద్ద సంఖ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం గిరిజనులు బాజాబజంత్రీల మధ్య బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై ప్రధానోపాధ్యాయులకు అవగాహన

కోహీర్: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 17వ తేదీన ప్రారంభించనున్న తట్టురు బెల్లా వ్యాక్సిన్‌పై మంగళవారం మండల కేంద్రమైన కోహీర్‌లోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు పీహెచ్‌సీ వైద్యుడు శ్రీధర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తట్టు వ్యాధి వల్ల చిన్నారులు న్యూమోనియా వ్యాధికి గురవుతారన్నారు. ఈ వ్యాధి సోకిన వారు మెదడు వ్యాపు, విరోచనాలకు గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదాలు ఉంటుందన్నారు. తప్పకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా 9నెలల-15సంవత్సరాల మధ్యలోపు వారందరికి ఎంఆర్ వ్యాక్సిన్ వేసుకునే విధంగా చూడాలన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీధర్

అప్పుడు రోడ్లపై అమ్మకాలు..

ఇప్పుడు షెడ్లలో విక్రయాలు

- గజ్వేల్-ప్రజ్ఞాపూర్ నగరపంచాయతీ పరిధిలోని పాతూర్ చౌరస్తాలో రైతుల మార్కెట్
- ఆహ్లాదకర వాతావరణంలో అన్ని సౌకర్యాలతో ఏర్పాటు
- మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవే కారణం
- మంత్రికి జీవితాంతం రుణపడి ఉంటామంటున్న రైతులు



మార్కెట్‌లో కూరగాయలు కొంటున్న వినియోగదారులు

గజ్వేల్‌అర్బన్: ఆరుగాలం కష్టపడి పండించిన కూరగాయలను మొన్నటి వరకు రైతులు రోడ్డుపైనే అమ్ముకోవాల్సి వచ్చేది. రాజీవ్‌రహదారిపై వెళ్లే వారికి తాజా కూరగాయలను విక్రయిస్తూ ఉండేవారు. ప్రమాదకరంగా బతుకుపోరాటం సాగిస్తున్న చిరు రైతులపై రాష్ట్ర భారీనీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పెద్ద మనసుతో కరుణ చూపారు. ఏడు నెలల క్రితం గజ్వేల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ నుంచి రూ.29 లక్షలను విడుదల చేయించారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ నగరపంచాయతీ పరిధిలోని పాతూర్ చౌరస్తాలో మొదట షెడ్లు వేయిస్తే చాలనుకున్న అధికారులు అంత మేరకే ప్రభుత్వానికి నివేదిక పంపించారు. కానీ షెడ్లలో మౌలిక సదుపాయాల కల్పనకు ఇబ్బందులు ఏర్పడతాయని గుర్తించిన మంత్రి ఎన్ని నిధులైనా ఫర్వాలేదని భావించారు. అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అధికారులు ప్రత్యేక చొరవతో షెడ్లతో పాటు మక్కకంకులు కాల్చడానికి, విక్రయించడానికి ప్రత్యేక షెడ్లను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా తాగునీటికి ఆర్వో ప్లాంట్, చిన్నారుల కోసం ఆటవస్తువులు కల్పించారు. క్యాంటీన్‌కు ప్రత్యేక గది, మరుగుదొడ్లు, పార్కింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు. మహిళా రైతు కూరగాయలు విక్రయించే మైనపు బొమ్మతో విద్యుత్‌దీపాల మధ్య మార్కెట్ వెలిగిపోతుంది. దీనిని జూలై 26న ప్రారంభించారు.

నీడపట్టున ఉండి అమ్మకాలు

చిరు రైతులంతా కూరగాయాలను నీడపట్టున ఉండి అమ్ముకుంటున్నారు. ఎంతో ఆనందం మధ్య విక్రయాలు చేస్తున్నారు. గతంలో తాగునీటికి వారికి ఇబ్బందులు తలెత్తేవి. మరుగుదొడ్లు లేక ఇబ్బందులు కలిగేవి. కానీ ప్రస్తుతం అన్నింటినీ అందుబాటులోకి తీసుకువచ్చిన మంత్రి హరీశ్‌రావుకు జీవితాంతం రుణపడి ఉంటామని రైతులు పేర్కొన్నారు. అంతేకాకుండా గతంలో కంటే అధిక సంఖ్యలోనే వాహనదారులు మార్కెట్‌కు వస్తున్నారని వ్యాపారులుతెలిపారు.

సంతోషంగా ఉంది



గతంలో ఎండలో తీవ్ర ఇబ్బందులు పడుతూ మక్కకంకులు అమ్ముకునే వాళ్లం. రోడ్డుపై వాహనాలు వెళ్తూ, వస్తూ ఉంటే దుమ్ము మాపై పడేది. కానీ ఇప్పుడు నీడపట్టున, దుమ్ము లేకుండా విక్రయాలు చేపడుతున్నాం. ఎంతో సంతోషంగా ఉంది. అంతేకాకుండా మంత్రి హరీశ్‌రావు మార్కెట్ ప్రారంభించిన నాటి నుంచి వారం రోజుల్లో రెండు సార్లు మా సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. ఇంత చొరవ తీసుకుంటున్న మంత్రికి, ప్రభుత్వానికి జీవితాంతం రుణపడి ఉంటాం.

- కనకయ్య, రైతు

ఆందోళన నుంచి ఆనందంలోకి వచ్చినట్లుంది



రోడ్డుపై ఎప్పుడు ఏమవుతుందోనన్న ఆందోళన నుంచి ఆనందంలోకి వచ్చినట్లుంది. నీడపట్టునకు వచ్చి అన్ని సౌకర్యాల మధ్య విక్రయాలు చేసుకుంటున్నాం. మాకు భరోసా కల్పించి అన్ని సౌకర్యాలు కల్పించిన మంత్రి హరీశ్‌రావు వెంటే మేము ఉంటాం. ఇంత మంచి మంత్రి ఉండడం, మా గురించి ప్రత్యేకంగా ఆలోచించడం చాలా ఆనందకరం. మహిళలమంతా సంతోషంగా ఉన్నాం.

- పద్మ, మహిళా రైతు



వర్షాల్లేక చిలప్‌చెడ్ మండలం జగ్గంపేటలో బీళ్లుగా మారిన పంట పొలాలు



చిలప్‌చెడ్ మండలం జగ్గంపేటలో వాడిపోతున్న మొక్కజొన్న పైరు



దుబ్బాక వ్యవసాయ డివిజన్‌పరిధిలోని చందాపూర్‌లో ఎండిపోయిన రావులచెరువు



నీరు లేక బోసిపోయిన నర్సాపూర్ మండలం హన్మంతాపూర్ సమీపంలో చెరువు

ఈ సారి వర్షాకాలం ప్రారంభంలో వరుణుడు అందరినీ ఆనందపరిచాడు. వానలు మస్తుగా పడతాయన్నట్టు భరోసా ఇచ్చాడు. అన్నదాతలంతా సంతోషంతో సాగు ప్రారంభించారు. ఆ తర్వాత వరుణుడు ముఖం చాటేశాడు. రైతుల ఆశలన్నింటినీ ఆవిరి చేస్తున్నాడు. కరువు విలయతాండవం చేస్తోంది. చెరువులు, బోర్లు ఎండిపోయాయి. పైర్లన్నీ వాడుముఖం పట్టాయి. కళావిహీనంగా దర్శనమిస్తోన్న తమపై కనికరం చూపమంటూ వేడుకుంటున్నాయి చెరువులు, కుంటలు. ఒక్కసారొచ్చి పలకరించిపో అన్నట్లుగా ప్రాథేయపడుతున్నాయి పైర్లు. ఇక అన్నదాతలంతా కళ్లలో నీరు దాచుకుని.. గుండెల్లో బాధను దిగమింగుకుని ఆశగా వరుణుడి రాక కోసం వేచిచూస్తున్నారు.

కరువు.. దరువు

- ఖరీఫ్‌కు కష్టాలు
- ప్రారంభంలో జోరుగా వర్షాలు
- అంతటా సాగు చేపట్టిన అన్నదాతలు
- తర్వాత ముఖం చాటేసిన వరుణుడు
- వేసవిని తలపిస్తున్న వాతావరణం
- పదిరోజులుగా జాడ లేని వర్షం
- ఎండిపోయిన చెరువులు, కుంటలు
- అడుగంటిన భూగర్భజలాలు
- వాడిపోతున్న వరి మొక్కజొన్న, పత్తి తదితర పైర్లు
- వర్షం కోసం రైతుల ఎదురు చూపు
- వాన రాకపోతే ఈ సారీ కష్టాలే

నర్సాపూర్: వర్షాకాలం మొదట్లో బాగా వర్షాలు పడటంతో గతంలో కంటే అధికంగా ఈ ఖరీఫ్‌లో సాగు చేయడానికి రైతులు సిద్ధమయ్యారు. మండలంలో ఖరీఫ్‌లో వరి సాధారణ విస్తీర్ణం 5900 ఎకరాలు కాగా ఇప్పటికీ 3500 ఎకరాల వరకు సాగు చేశారు. మొక్కజొన్న సాగు విస్తీర్ణం 2600ఎకరాలు కాగా 2350 ఎకరాలు సాగు చేశారు. జూన్‌లో వర్షాలు తరుచు పడటంతో నర్సాపూర్ మండలంలో 187.7 మిమీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 182 మి.మీ నమోదైంది. దీంతో రైతులు ముమ్మరంగా వ్యవసాయ పనులు ప్రారంభించారు. జూలై వచ్చాక వరుణుడు రైతులతో ఆడుకుంటున్నాడు. జూలైలో 236.9మి.మీ వర్షం నమోదు కావాల్సి ఉండగా 215 మి.మీ మాత్రమే నమోదైంది. జూలై 20వ తేదీన కొద్దిపాటి వర్షం పడింది. ఇక ఆ తర్వాత నుంచి నర్సాపూర్ ప్రాంతంలో చుక్క వర్షం పడలేదు. ఇప్పటికీ మండలంలోని ఏ చెరువులోకి నీరు వచ్చిన దాఖలాలు లేవు. బోర్లలో భూగర్భజలాలు అడుగంటాయి. పైగా ప్రభుత్వం 24గంటల విద్యుత్ సరఫరా చేస్తుండటంతో అవసరమున్నా లేకున్నా అదేపనిగా బోర్లు నడుస్తుండటంతో భూగర్భంలో ఉన్న కాస్త నీరు కూడా పూర్తిగా లేకుండా పోయే ప్రమాదముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. వర్షాలపై ఆధారపడి వేసిన పంటలు ఇప్పటికే వాడిపోయే దశకు వచ్చాయి. మొక్కజొన్న పంట దెబ్బతినే ప్రమాదముందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.



దుబ్బాక వ్యవసాయ డివిజన్‌పరిధిలోని చందాపూర్‌లో వర్షాలు లేక ఎండిపోతున్న మొక్కజొన్నచేను

పంటలు ఎండిపోతున్నాయ్!

తొగుట: దుబ్బాక వ్యవసాయ డివిజన్ పరిధిలో సకాలంలో వర్షాలు కురియక భూగర్భజలాలు అడుగంటిపోయాయి. రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి. మొక్కజొన్న, పత్తి, వరి పంటలను కాపాడుకోవడం కోసం రైతులు నానా తంటాలు పడుతున్నారు. దుబ్బాక వ్యవసాయ డివిజన్ పరిధిలోని దుబ్బాక, మిరుదొడ్డి, దౌల్తాబాద్, మండలాల్లో అధికారిక లెక్కల ప్రకారం సుమారు 7,520 హెక్టార్లలో వరి, 21,180 హెకార్లలో మొక్కజొన్న, 4880 హెక్టార్లకు పత్తి, 2 వేల హెక్టార్లలో కంది, కూరగాయల పంటలను రైతులు సాగుచేశారు. తొగుట మండలంలో 1890 హెక్టార్లలో వరి, 5200 హెక్టార్లలో మొక్కజొన్న, 1410 హెక్టార్లలో పత్తి, 350 హెకార్లలో కంది, కూరగాయల పంటలు సాగుచేశారు. ఈ సారి జూన్‌లో సగటున 110 మిల్లీ మీటర్ల వర్షపాతం కురియాల్సి ఉండగా 220 మిల్లీ మీటర్ల వర్షపాతం కురిసింది. జులైలో 220 మిల్లి మీటర్ల వర్షపాతం కురియాల్సి ఉండగా కేవలం 139 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా చెరువులు, కుంటల్లోకి చుక్కనీరు రాకపోవడంతో రైతులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. మరో వైపు ప్రభుత్వం వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేయడంతో బోరుబావులలో నీరు అడుగంటి పోతుంది. ఇప్పటికే రైతులు వేసిన పంటలు 30 శాతం దెబ్బతిన్నట్లు వ్యవసాయ అధికారుల అంచనా. పది రోజుల వరకు ఇదే పరిస్థితి కొనసాగితే 90 శాతానికి చేరినా ఆశ్చర్యపోనవసరం లేదు.



చిలప్‌చెడ్ మండలం గౌతాపూర్‌లో నీరు లేక ఎండిపోయిన చెరువు



నర్సాపూర్‌లోని రామచంద్రాపూర్ చెరువులో కొద్దిపాటి నీరు



దుబ్బాక వ్యవసాయ డివిజన్‌పరిధిలోని ఏటిగడ్డ కిష్టాపూర్‌లో ఎండిన మొక్కజొన్నచేను



చందాపూర్‌లో నీరులేక ఎండిపోయిన రావులచెరువు

ఎడారుల్లా మారిన చెరువులు, కుంటలు

చిలప్‌చెడ్: వర్షాకాలం మొదలై రెండు నెలలు పూర్తయినా అనుకున్న మేర వర్షాలు కురియకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అంతటా చెరువులన్నీ ఎడారుల్లా దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ రికార్డుల ప్రకారం మేలో 28 మి.మీ వర్షం కురియాల్సి ఉండగా 4.4మి.మీ మాత్రమే కురిసింది. జూన్‌లో 228 మి.మీ టర్లకు 67.7 మి.మీ కురిసింది. జూలైలో 279మి.మీ కురియాల్సి ఉండగా, 142.6 మి.మీటర్లు మాత్రమే కురిసింది. దీంతో పంటలపై తీవ్ర వర్షాభావ ప్రభావం ఏర్పడింది.

ఎండిపోయిన చెరువులు, కుంటలు

వర్షాలు కురువని కారణంగా చెరువుల్లో, కుంటల్లో నీరు లేక బీటలు వారాయి. గతేడాది కురిసిన వర్షం నీరు ఎండకాలంలో కాస్తోకూస్తో ఉండగా వర్షాకాలంలో మాత్రం నీరు లేక చెరువులు బోసిపోతున్నాయి. ఇది వరకు కనీసం 30 నుంచి 50శాతం చెరువుల్లో నీరు ఉండేది కానీ ఈ ఏడాది పరిస్థితి దారుణంగా మారింది.

అడుగంటిన భూగర్భజలాలు

చెరువుల కింద పంటలు పండినా, పండకున్నా బోరుబావుల వద్ద తప్పకుండా పండుతాయన్న నమ్మకం రైతులకు ఉంది. కానీ ఈ ఏడాది భిన్నంగా మారింది. సరైన వర్షాలు లేనందున చాలా బోర్లలో భూగర్భజలాలు అడుగంటిపోయాయి. ఐదు ఎకరాలు పండించే రైతు సైతం ఒక టిన్నర నుంచి రెండు ఎకరాలు సాగు చేస్తున్నాడు.

ఎండిపోతున్న పంటలు

మండల పరిధిలో వరి, మొక్కజొన్న, పత్తి పంటలు సాగు చేశారు. వర్షాలు లేక మొక్కజొన్న వాడిపోగా, వరిచేళ్లు బీటలు వారుతున్నాయి.

వర్షాల కోసం పూజలు

మండల పరిధిలోని గౌతాపూర్, సోమక్కపేట తదితర గ్రామాల్లోని ప్రజలు వర్షాలు కురువాలని పూజలు నిర్వహించారు. గౌతాపూర్‌లో కప్పను ఊరేగిస్తూ గడపగడపకు నిండు బిందెతో అభిషేకం చేస్తూ ఊరేగించారు. సోమక్కపేటలో శివుడు, గణపతి దేవుళ్లకు పాలాభిషేకం, జలాభిషేకాలు నిర్వహించారు. వర్షాలు కురవాలని రైతులు మొక్కని దేవుడు లేడు. మరి ఇప్పటికైనా వరుణుడు కరుణిస్తాడో లేదో.

పెట్టుబడి వస్తదో రాదోనని భయం వేస్తుంది



నాకు భూమి సరిగ్గా లేన్నందున వేరే వాళ్ల బోరుబావి వద్ద బటాయికి తీసుకొని సాగు చేస్తున్నా. నాల్గు ఎకరాలు నాటు వేయాల్సి ఉండగా, రెండు ఎకరాలు మాత్రమే వేశాం. అయినప్పటికీ బోరు మరీ తక్కువ పోస్తుండటంతో వేసిన పంట కూడా పండుతదో లేదో అనుమానంగా ఉంది. పెట్టిన పెట్టుబడి కూడా వస్తదో రాదో అని భయం వేస్తుంది.

- నర్సింలు, రైతు, జగ్గంపేట

వర్షాలు పడకపోతే తిండి కూడా కరువే



ఈ సారి వర్షాలు కురియకుంటే పంటలు పండక తిండి గింజలు కూడా కరువైటట్టే ఉంది. ఎందుకంటే చెరువు కింద కాకపోయినా బోర్ల దగ్గరైనా పండుతాయన్న నమ్మకం ఉండేది. వర్షాలు లేక ఆ బోర్లు కూడా సరిగ్గా పని చేయడం లేదు.

- శ్రీరాములు, రైతు , చిలప్‌చెడ్

వ్యవసాయ పనులే లేవు



వర్షాలు కురిసి ఉంటే పొలం పనులకు ఎవరైనా పిలిచే వారు. దీంతో చేతినిండా పని ఉండేది. వానలు పడకపోవడం వల్ల వ్యవసాయ పనులు ఎక్కువగా లేన్నందున ఇప్పుడు పనులు లేక ఖాళీగా ఉన్నాం. వర్షాలు పడితేనే మాకు పనులు దొరుకుతాయి.

- దుర్గదాస్, రైతు, జగ్గంపేట

50 శాతం కూడా నమోదు కాని వర్షం



ఈ ఖరీఫ్ సీజన్‌లో కురువాల్సిన వర్షంలో 50శాతం కూడా నమోదు కాలేదు. దాన్ని ద్వారా మండల పరిధిలో ఆశించిన సాగు విస్తీర్ణం లేదు. బోర్లపై ఆధార పడ్డ వారు కూడా తక్కువ మొత్తంలో సాగు చేస్తున్నారు. ఇకపై వర్షాలు కురిస్తేనే సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉంది.

- ఏవో రాజు

ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..

1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 1

1. చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. విటమిన్ ఎ : రేచీకటి :: ----- : రికెట్స్
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----
ఎ) కెరొటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. ధర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : --------
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : **ఎ**
వివరణ: ఉష్ణోగ్రతను కొలిచే సాధనం ధర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

5. రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: --------
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: **సి**
వివరణ: రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్‌టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. రైతు : నాగలి :: సైనికుడు: ---------
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: **డి**
వివరణ: పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. బలం: వాట్ :: విద్యుత్ : --------
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: **సి**
వివరణ: బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

10. ముఖేష్: హాకీ :: చెస్ : --------
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: **బి**
వివరణ: ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. కొలంబో : శ్రీలంక :: ------ : ఆఫ్ఘనిస్థాన్
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్

12. హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----
ఎ) చెన్నై బి) పనాజి సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: **ఎ**
వివరణ: హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: --------
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరత నాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : ---------
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: **బి**
వివరణ: చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. ఇండియా : రూపాయి :: జపాన్ : --------
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: **సి**
వివరణ: ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

17. గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: **డి**
వివరణ: గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: ---------
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: **బి**
వివరణ: ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------
ఎ) గధాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్. దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

